నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 09, జనవరి 2026 | 16 పేజీలు






# సంక్రాంతికి.. ప్రత్యేక బస్సులు




2 లో..

**నేటి నుంచి నడపనున్న బస్సులు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు**

**ఈనెల 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు**

**పెరగనున్న రద్దీ**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** సంక్రాంతి పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగను ఎంత ఘనంగా జరుపుకుంటారో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సంక్రాంతి పర్వదినాన్ని అంతకంటే ఎక్కువ భక్తశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తమ తమ స్వగ్రామాలకు చేరుకుంటారు. హైదరాబాదులో ఉన్న ఆంధ్ర వారంతా తమ ప్రాంతాలకు వెళ్తారు. అదేవిధంగా ప్రభుత్వము ఈ నెల 10 నుంచి 16 వరకు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడంతో రద్దీ పెరగనుంది. సెలవులు కావడంతో ఎంతోమంది తమ తమ స్వగ్రామాలకు చేరుకోవడంతోపాటు చూడదగిన ప్రదేశాలకు వెళ్లి వస్తుంటారు.

ఈ క్రమంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ఏడు తెలంగాణ బస్సు డిపోల నుంచి ప్రత్యేక బస్సులను నేటి నుంచి నడిపేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ నుండి ఎక్కువ శాతం విజయవాడ, గుంటూరు, తదితర ప్రాంతాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో జాతీయ రహదారి 65 రద్దీగా మారుతుంది. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా బస్సుల్లో రద్దీ తీవ్రంగా ఉంది. ఈ క్రమంలోనే రద్దీ నివారణ నిమిత్తం ఆర్టీసీ అధికారులు నేటి నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. కోదాడ డిపో నుంచి 42 ప్రత్యేక బస్సులు, సూర్యాపేట నుండి 28, యాదగిరిగుట్ట నుండి 44, నార్కెట్పల్లి నుండి 42, దేవరకొండ బస్ డిపో నుండి 62, మిర్యాలగూడ బస్ డిపో నుండి 44, నల్గొండ బస్ డిపో నుండి 36 బస్సులను నడిపేందుకు కేటాయించారు. నల్లగొండ రీజన్ పరిధిలోని ఏడు బస్సు



2 లో..

# సమస్యలు లేని పట్టణంగా నల్గొండను తీర్చిదిద్దుతా

**రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ రూరల్ జనవరి 08, ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పట్టణంలోని అన్నేశ్వర గుట్ట వద్ద అమృత్2 పథకం కింద కోటి నలభై ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 1100 కిలో లీటర్ల తాగునీటి ట్యాంకును ప్రారంభించారు. 3 కోట్ల 14 లక్షల 60 వేల వ్యయంతో వల్లభరావు చెరువు సుందరీ కరణ పనులకు శంకుస్థాపన చేశారు. లెప్రసీ కాలనీలో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. లతీఫ్ సాబ్ గుట్ట సమీపంలో రూ. 50 లక్షల రూపాయల టిపి టియు ఎఫ్ఐడిసి



2 లో..

# మాయాజాలంలో రుణమాఫీ

**అసంపూర్తిగానే రుణమాఫీ**

**కొంపముంచిన సాంకేతిక సమస్యలు**

**నిధులుండి జమకు నోచుకుని రుణమాఫీ డబ్బులు**

**కుటుంబాలకు సంబంధం లేని వ్యక్తుల వివరాల పొందుపరిచిన బ్యాంకర్లు**

**లబోదిబో మంటున్న అన్నదాతలు**

**ప్రత్యామ్నాయాన్ని అన్వేషించని అధికారులు**

**యాదాద్రి జిల్లాలో 882 మంది రైతులకు నిలిచిన రూ 5.79 కోట్లు**

**అసంపూర్తిగానే అన్నదాతల రుణ విముక్తి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రైతు రుణమాఫీ పథకం యాదాద్రి భువనగిరి జిల్లాలో సాంకేతిక లోపాలు, బ్యాంకుల నిరక్ష్యం, అధికారుల ఉదాసీనతతో మాయా జాలంగా మారింది. నిధులు విడుదలైనప్పటికీ వందలాది రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ డబ్బులు జమకాకపోవడంతో అన్నదాతలు లబోదిబో మంటున్నారు. జిల్లాలో మొత్తం 882 మంది రైతులకు

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

**(మొదటి పేజీ తరువాయి..)**

డిపోల ద్వారా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారము ఈ బస్సులను నడుపుతారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చేందుకు బస్సులను నడుపుతున్నట్లు నల్లగొండ రీజియన్ ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఏడు డిపోల పరిధిలో మొత్తం 298 ప్రత్యేక బస్సులను నడిపేందుకు ప్రణాళిక రూపొందించారు. డిపోల వారీగా బస్సుల కండిషన్ సిద్ధం చేసి ఉంచారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం దసరాకు, సంక్రాంతికి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ అధికారులు నడుపుతారు. దసరాకు, సంక్రాంతికి వారం నుండి పది రోజుల వరకు సెలవులు ఇస్తున్న నేపథ్యంలో ప్రత్యేక బస్సులను నడపడం ఆనవాయితీగా వస్తుంది. ఆర్టీసీ కూడా ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రత్యేక బస్సులను నడుపుతూ ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా చర్యలు చేపట్టింది. నేటి నుంచి ఇక రద్దీ ప్రారంభం కానుంది. నేడు ప్రత్యేక బస్ సర్వీసులను ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ, డీలక్స్, సూపర్ లగ్జరీ, గరుడ, రాజధాని తదితర బస్సులు ప్రస్తుతం నడుపుతున్న సంగతి తెలిసిందే. ప్రత్యేక బస్సులు నడుపుతున్న నేపథ్యంలో చార్జీలు కూడా ఎక్కువగా తీసుకునే అవకాశం లేకపోలేదు. మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వము, రవాణా శాఖ అధికారులు ప్రయాణికుల సౌకర్యం నిమిత్తము బస్సుల సంఖ్యను కూడా పెంచారు. అంతేకాకుండా ఆయా గ్రామాలకు, పట్టణాలకు, నగరాలకు నడిపే ట్రిప్పుల సంఖ్యను కూడా పెంచి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే సంక్రాంతి కూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా చూస్తున్నారు. ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు నడుపుతారు. ఆ తర్వాత తిరిగి 17 నుంచి 20వ తేదీ వరకు బస్సులు నడుపుతారు. దిల్సుఖ్నగర్, ఎల్బీనగర్ వద్ద కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని డిపోల నుంచి రోజుకు సుమారు 60 బస్సుల చొప్పున నడపనున్నారు. ప్రత్యేక బస్సుల్లో మామూలు రేట్ల కంటే అదనంగా చార్జీలు వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సమస్యలు లేని పట్టణంగా నల్గొండను తీర్చిదిద్దుతా

**(మొదటి పేజీ తరువాయి..)**

నిధులతో నిర్మించిన ఎస్ఈ2 యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. రూ. 68.83 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించనున్న మోతికుంట పనులకు శంకుస్థాపన చేశారు. నూతనంగా ప్రారంభించిన ఎస్ఈ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలలో నల్గొండ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తూ బిల్లు పాస్ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మేలో జరగనున్న మేయర్ ఎన్నికల్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి మేయర్ రానున్నారని ఆయన వెల్లడించారు. నల్గొండ పట్టణంలో 272 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి సరఫరా పథకాలను చేపట్టడం జరిగిందని, 53 కోట్ల రూపాయలతో టి యుఎఫ్ ఐడిసి ద్వారా రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పనులు జరుగుతున్నాయని, మరో 109 కోట్లతో సి సి రోడ్లు, 9 కోట్ల రూపాయలతో పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లను చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా గురువారం రెండు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని, మార్చిలోపు లతీఫ్ సాబ్ గుట్ట పనులను పూర్తి చేస్తామని, అలాగే బ్రహ్మంగారి గుట్ట వద్ద అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ,ఎవరు ఊహించని రీతిలో నిధులను తీసుకువచ్చి నల్గొండ ను అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్తులో నల్గొండను స్మార్ట్ సిటీగా చేయాలన్నదే తన సంకల్పమని అన్నారు. కార్పొరేషన్ కావడం వల్ల నల్గొండకు రాష్ట్ర ప్రభుత్వం నుండే కాకుండా కేంద్రం ద్వారా నిధులు వస్తాయని, నల్గొండ టౌన్ ను మోడల్ టౌన్ గా చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. 27 కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులు సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో నల్గొండ పట్టణాన్ని సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా 60 వేల కోట్లతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, 20వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల ప్రణాళిక నడుస్తున్నదని, మన్ననూరు శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ వంటి వాటిని చేపట్టడం జరిగిందని మంత్రి వెల్లడించారు. లెప్రసి కాలనీ వద్ద ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి కాంపౌండ్ వాల్ మంజూరు చేశారు. మోతికుంట అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి భవనానికి కూలర్లు, ఫ్యాన్, బొమ్మలు మంజూరు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్, ప్రజారోగ్య పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులున్నారు.

## మాయాజాలంలో రుణమాఫీ

**(మొదటి పేజీ తరువాయి..)**

సంబంధించిన రూ.5.79 కోట్ల రుణమాఫీ మొత్తం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. పథకం అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసినా, బ్యాంకింగ్ స్థాయి లోపాలు, డేటా మిస్‌మ్యాచ్‌లు కారణంగా రైతులు రుణ విముక్తి పొందలేక పోతున్నారు.యాదాద్రి జిల్లాలో నాలుగో విడత 11,691 మందిరైతులకు రూ.111.65కోట్లు, నల్లగొండ జిల్లాలో21,495 మంది రైతులకు రూ.236.85 కోట్లు,సూర్యాపేట జిల్లాలో 15,010 మంది రైతులకురూ.159.97కోట్ల చొప్పున ఉమ్మడి జిల్లాలో మొత్తం48,196 మంది రైతులకు రూ.508.47కోట్ల రుణంమాఫీ కావాల్సి ఉండగా అనేక మంది రైతులకు సాంకేతిక కారణాలతో రుణమాఫీ నిధులు జమ కాలేదన్న ఆరోపణ సైతం లేకపోలేదు. ఇదిలా ఉంటే గత మూడు విడతల్లో యాదాద్రిజిల్లాలో 68,584 మంది రైతులకు రూ.553.82కోట్లు,సూర్యాపేట జిల్లాలో 1,12,259 మంది రైతులకురూ.845.05కోట్లు, నల్లగొండ జిల్లాలో 2,12,486మంది రైతులకు రూ.1,767.98 కోట్ల రుణమాఫీజరిగింది. నల్లగొండ జిల్లాలో మొదటి విడతలో1,05,197మంది రైతులకు రూ.579.14కోట్లు, రెండోవిడతలో 63,014 మంది రైతులకు రూ.632.92కోట్లు,మూడో విడతలో 44,275 మందికి రూ.555.92కోట్లురుణమాఫీ జరిగింది. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి విడత 36001 మంది రైతులకు రూ.197.88 కోట్లు, రెండో విడత 19660మంది రైతులకు రూ.192.10 కోట్లు మూడో విడతలో 12923 మంది రైతులకు గాను రూ.163. 83 కోట్లు, నాలుగో విడత 76 20 మంది రైతులకు గాను 71.10 కోట్ల రూపాయలు రుణమాఫీ కింద విడుదల చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో ఇప్పటికీ సాంకేతిక కారణాలతో యాదాద్రి భువనగిరి జిల్లాలో 882మంది రైతులకు గాను సుమారుగా 5.79 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ జరగాల్సి ఉంది .బాధిత రైతులు నిత్యం బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలాతిరుగుతున్న కనికరం చూపే నాథుడే కరువయ్యారు.కొంపముంచిన సాంకేతిక సమస్యలు....అధికారులు, బ్యాంకర్లు పదే పదే సాంకేతిక సమస్యలు అంటూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆధార్ ,బ్యాంక్ ఖాతా,భూహక్కు వివరాల సరిపోలికలో తలెత్తిన లోపాలు, సర్వర్ సమస్యల పేరుతో నెలల తరబడి కాలయాపన జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుటుంబాలకు సంబంధం లేని వివరాలు...అనేక సందర్భాల్లో రైతు కుటుంబాలకు సంబంధం లేని వ్యక్తుల పేర్లు, ఖాతా వివరాలు రుణమాఫీ జాబితాల్లో నమోదవడం గమనార్హం. బ్యాంకు సిబ్బంది నిరక్ష ్యంగా చేసిన డేటా ఎంట్రీల వల్ల నిజమైన రైతుల ఖాతాలు పక్కకు నెట్టబడ్డాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తప్పిదాలను సరిదిద్దడంలో బ్యాంకులు చొరవ చూపడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.నిధులుండి జమ కాని డబ్బులుప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయని అధికారికంగా ప్రకటించినప్పటికీ, అవి రైతుల ఖాతాల్లోకి చేరకపోవడం పట్ల తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిధులున్నా జమ కాని పరిస్థితి పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి.సాగుపై తీవ్ర ప్రభావం...యాసంగి సాగు సీజన్ కీలక దశలో ఉన్నప్పటికీ రుణమాఫీ జమ కాకపోవడంతో రైతులు కొత్త రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. బ్యాంకులు పాత బాకీలు తీర్చితేనే కొత్త రుణాలు ఇస్తామని స్పష్టం చేయడంతో రైతులు ప్రైవేట్ ఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.ప్రత్యామ్నాయం లేక అధికారుల మౌనం...సమస్య తీవ్రత తెలిసినా జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకోకపోవడం, బ్యాంకులపై ఒత్తిడి తేవడంలో అధికారులు విఫలమవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలు అన్వేషించకుండా కాలయాపన చేయడం రైతుల కష్టాలను మరింత పెంచుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.పెండింగ్‌లో ఉన్న 882 మంది రైతుల రుణమాఫీ మొత్తాన్ని తక్షణమే జమ చేయాలని,బ్యాంక్ వారీగా పెండింగ్ జాబితాను బహిర్గతం చేయాలని,తప్పు డేటా నమోదు చేసిన బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.జిల్లా కలెక్టర్ స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని,లేకపోతే రుణమాఫీ మాయాజాలంపై ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.



## రైతుల ఆదాయం పెంచడమే ప్రధాన లక్ష్యం

**రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఏ. సురేంద్రమోహన్**

**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 8**

రైతుల ఆదాయం పెంచడమే ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఏ. సురేంద్రమోహన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి వ్యవసాయ , హార్టికల్చర్, మార్కెటింగ్ .సహకార శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు అదనపు ఆదాయం పెంచడమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.2047 విజన్ డాక్యుమెంటరీ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి, ఆదాయం పెంచదానికి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రధాన లక్ష్యంగా వ్యవసాయ రంగంలో సాగు విస్తీర్ణం, పంటల దిగుబడి, నాణ్యమైన విత్తనాల సరఫరా, ఎరువులు-పురుగుమందుల లభ్యతపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని తెలిపారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలను సమయానుకూలంగా అందించాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులదేనని అన్నారు.ఉద్యాన పంటల విస్తరణ, నర్సరీల అభివృద్ధి, సూక్ష ్మ సాగునీటి పద్ధతుల అమలు, పంట అనంతర నిర్వహణపై ఉద్యాన శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి పై ప్రభుత్వం స్థలము ఉంటే ప్రతి 50 కిలోమీటర్ల కు ఒక ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేసుకోవాలని రైతులకు ఆదాయం పెరిగే విధంగా అవకాశం కల్పించాలని, అప్పుడే నల్గొండ హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చెందుతుందన్నారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాల (నీశిప్బీ) బలోపితం చేయడం ద్వారా రైతులకు న్యాయమైన ధరలు లభిస్తాయని ,రైతు సంఘాలకు 15 లక్షల నుంచి 30 లక్షల వరకు వ్యాపారం చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామన్నారు.జిల్లాలో ఆర్గానిక్ పంటల వ్యవసాయం చేసే రైతులు 300 మంది ఉన్నారని, త్వరలో ఆర్గానిక్ రైతుల కు ఒక యాప్.ను ప్రవేశపెట్టబోతున్నామని, రైతులు అదనపు ఆదాయం రావడానికి ఆర్గానిక్ పంటల వైపు వెళ్లాలని సూచించారు.సహకార కోపరేటివ్ మార్కెటింగ్ శాఖ రైతు ఉత్పత్తులకు న్యాయమైన ధరలు కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు.రాష్ట్రంలో రబీ పంటకు యూరియా కొరత లేదని, ఫర్టిలైజర్ యాప్ ద్వారా అందరికి అందుతున్నదని, యూరియా పై ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకోవచ్చుని, ఎక్కడైనా కొనవచ్చని, స్లాట్ బుక్ చేసుకుని యూరియా దర్జాగా తీసుకోవచ్చుని యూరియా విషయంలో రైతులు చాలా సంతోషంగాఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు తో సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో యూరియ ఇతర అన్ని పథకాల పై అధికారులతో సమీక్షించి రైతులకు పూర్తి స్థాయిలో అందేలా పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, డి సి ఓ పత్య నాయక్ ,జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, హార్టికల్చర్ అధికారి సుభాషిని హాజరయ్యారు.

## న్యూఇరా జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 8, ప్రభాతవార్త:**

స్థానిక న్యూ ఇరా జాన్స న్ కిడ్స్ పాఠశాలలో సంక్రాంతి వే డుకలు ఘ నంగా ని ర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా వి ద్యార్థినుల కో సం పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ భూమేశ్వర్‌రావు మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలను విద్యార్థులు కలిసి జరుపుకోవడం మన సంస్కృతి, విలువలు మరింత బలపడతాయని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్ కోటేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో కూడా ప్రతిభ చూపినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు మధ్య ఉన్న వైన్ షాప్‌ను తొలగించాలి

### వైన్ షాప్ ముందు ధర్నాకు దిగిన విద్యార్థులు, నూతన సర్పంచులు నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ కు అనుమతి ఇచ్చిన ఎక్సైజ్ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించిన గుడిపల్లి పోలీసులు






**పెద్ద అడిశర్ల పల్లి,08 జనవరి ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో పాఠశాలల మధ్యలో ఉన్న వైన్ షాపును తొలగించాలని విద్యార్థులు, మండలంలోని సర్పంచులు వైన్ షాప్ ముందు ధర్నా నిర్వహించిన సంఘటన గురువారం నాడు మండల కేంద్రంలో చోటుచేసుకుంది, మండల కేంద్రంలోని కస్తూరిబా ఆశ్రమ పాఠశాల, సెయింట్ మేరీ పాఠశాల, కృష్ణవేణి పాఠశాల, గ్రామపంచాయతీ కార్యాలయం అన్ని ఈ వైన్స్ షాపు చుట్టూ కార్యా లయాలు ఉన్నాయని అధికారులకు తెలిసినప్పటికీ నిబంధనను ఉల్లంఘించి వైన్ షాపును ఏర్పాటు చేయడం జరిగింది, స్థానిక ప్రజలు ఎన్నోసార్లు ఎక్సైజ్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు, సర్పంచులు మాట్లాడుతూ పాఠశాలలకు అతి సమీపంలో వైన్స్‌షాపు ఉండడంతో మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారన్నారు. దాంతో వి ద్యార్థులు, తల్లిదండ్రులు భయ బ్రాంతులకు గురవుతున్నారన్నారు. విద్యార్థులను పాఠశాలకు పంపేందుకు తల్లిదండ్రులు జంకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్‌శాఖ నిబంధనలు కాకుండా స్థానిక పరిస్థితులు,పాఠశాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వైన్స్‌షాపును మరో చోటకు మార్చేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కావాలి కృష్ణయ్య, పీ.ఏ పల్లి మండల సర్పంచ్లు వంగాల శ్రీనివాస్ రెడ్డి,రామావత్ చిరంజీవి,మద్దిమడుగు నెల్సన్, నేనావత్ అనిత లక్ష్మణ్, స్వామి,రమేష్, నాయక్, గోవర్ధన్, ప్రదీప్, సన్నీ, కళ్యాణ్,మేగవత్ కిషన్, ఏఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దిమడుగు వెంకటేష్,జల్లెల్ల ఇద్దిరాములు తదితరులు ఉన్నారు

## నేరాలు-దారుణాలు

# పాత కక్షలతో కత్తితో దాడి

### నిందితుడు అరెస్టు

**హుజూర్ నగర్ క్రైమ్ , జనవరి 08, ప్రభాతవార్త :** పాత కక్షల తో గొడవపడి ఇరువురు యువకులపై కత్తితో దాడి చేసిన ఘటనలో నిందితున్ని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ మఠంపల్లి బైపాస్ రోడ్డు లోని కాలనీ లో నివసించే జనిగ నాగమణి ,గోసుల శ్రీనులకు కొన్నాళ్లుగా భూ వివాదం నడుస్తోంది. ఇదిలా ఉండగా ఈనెల 3 న గోసుల శ్రీను కుటుంబ సభ్యుడైన గోసుల గంగయ్య తో నాగమణి కొడుకు జనిగ వినయ్ మద్యం మత్తులో గొడవపడ్డాడు . విషయం తెలుసుకున్న గంగయ్య మనవళ్లు గోసుల వినోద్ , నవీన్ లు అక్కడి కి రాగానే జనిగ వినయ్ పథకం ప్రకారం ముందుగానే వెంట తెచ్చుకున్న కత్తితో వినోద్,నవీన్ ల పై దాడి చేశాడు . ఈ దాడిలో ఇరువురుకి తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు గాయాలైన వారికి మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు . బాదితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గురువారం అదుపులోకి తీసుకుని కోర్టు లో హాజరు పరిచారు. కోర్టు ఆదేశాల మేరకు వినయ్ ను నల్లగొండ జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్ ఐ బి మోహన్ బాబు తెలిపారు .

# ఆస్పత్రిలో వైద్యం వికటించి యువకుడి కాలుకు ఇన్ఫెక్షన్ ....

### కాలు తొలగింపు ... బాధితుల ఆందోళన.....!!






**హుజూర్ నగర్ టౌన్, జనవరి 8, ప్రభాత వార్త:** హుజూర్‌నగర్ పట్టణంలోని సింధు ఎముకల ఆస్పత్రిలో జరిగిన సర్జరీ వికటించడం తో ఒక యువకుడు తన కాలును కోల్పోయాడు. మఠంపల్లి మండలం చౌటపల్లి కి చెందిన యువకుడు గుంజ శివ మూడు రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ లో కాలుకు గాయమై కాలు ఆపరేషన్ కోసం మూడు రోజుల క్రితం ఈ ఆస్పత్రిలో చేరాడు. సదరు యువకుడికి వైద్యులు శస్త్రచికిత్స సక్రమంగా నిర్వహించ లేదని అది వికటించి పరిస్థితి విష మించిందని బాధిత కుటుంబీ కులు ఆరోపించారు. ఈ విషయంలో నొప్పి ఎక్కువైన నొప్పి తగ్గడానికి ఇంజక్షన్లు ఇచ్చి సర్ధిక పుచ్చారే తప్ప సరైన చికిత్స అందించలేదని దీనితో కాలు పూర్తిగా పాడైపోవడం తో మెరుగైన వైద్యం కోసం బాధితు డిని ఖమ్మంలోని మరో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు కాలు పూర్తి గా చెడిపోయిందని ప్రాణా పా యం తప్పించాలంటే కాలును తొలగించక తప్పదని వెల్లడించి, ఆపరేషన్ చేసి కాలును తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రి ఎదుట ఉద్రిక్తత..... వైద్యుల నిర్లక్ష్యం వల్లే నిండు నూరేళ్ల భవిష్యత్తు ఉన్న యువకుడు వైద్యం కోసం వచ్చి వికలాంగుడిగా మారాడని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధితుడి కుటుంబ సభ్యులు, బంధువులు సింధు ఆస్పత్రి ముందు నాలుగు గంటల పాటు ఆందోళన చేసి ధర్నా నిర్వహించారు కు దిగారు.చేసి ధర్నా నిర్వహించారు. ఈ గతంలో కూడా ఈ ఆస్పత్రిలో పలు సర్జరీ లు విఫలమైన దాఖలాలు ఉన్నా యని, జిల్లా వైద్యాధికారులు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు. డిఎంహెచ్వో వెంకటరమణ వివరణ.... ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

# సమైక్యతను చాటి చెప్పే క్రీడలను ప్రోత్సహించాలి

### డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి



**గరిడేపల్లి, జనవరి 8, ప్రభాతవార్త :** గ్రామాల్లో సమైక్యతను చాటి చెప్పే క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్స హించాలని కోదాడ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో పొనుగోడు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ చైతన్యవంతమైన పొనుగోడు గ్రామంలో ఐక్యతను చాటి చెప్పే ఆటల పోటీలను నిర్వహించడం పట్ల ఆయన అభినందించారు. క్రీడల ద్వారా నైపుణ్యం గల క్రీడాకారులు మాత్రమే వెలుగులోకి వస్తారని, కులం, మతం, రాజకీయం తారతమ్యం లేకుండా కేవలం అందరూ పాల్గొనే అవకాశం క్రీడలకే ఉంటుందని తెలిపారు. అటువంటి క్రీడలను పొనుగోడు గ్రామంలో నిర్వహించడం ఎంతో అభినందనీయమైన విషయం అని తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే క్రీడలను అందరూ ప్రోత్స హించాలని కోరారు. ఈ క్రీడలు నైపుణ్యముల క్రీడాకారులను గుర్తించడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొ ని క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తిని చాటాలని, స్నేహపూరిత వాతావరణం లో క్రీడలు సాగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్, గ్రామ సర్పంచ్ కటకం వేణు, ఉప సర్పంచ్ జోగు అరవింద రెడ్డి, మాజీ ఎంపీపీ కటకం ఆషా రమేష్, మాజీ సర్పంచ్ జోగు సరోజనమ్మ తో పాటు క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

### కట్టంగూర్ జనవరి 8, ప్రభాతవార్త



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన గుండు చంద్రయ్య అనారోగ్యంతో మరణించగా గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల నాగలక్ష్మి వెంకన్న గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్,కట్టంగూరు ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐతగోని నర్సింహగౌడ్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణ గౌడ్, వార్డు సభ్యులు అయితగోని సైదులు గౌడ్,ముషం లావణ్య ఉమేష్, బొమ్మగాని మహేష్ గౌడ్, కానుగు శ్రీను, ఎరుకల శశిధర్, ఐతగోని సైదమ్మ, మైనం ఉమా అంబేద్కర్, స్థానిక నాయకులు కొంపెల్లి యాదయ్య గౌడ్, గాదగోని వెంకన్నగౌడ్, పోగుల చంద్రయ్య గౌడ్, కోమటి దశరథ, కొంపల్లి సైదులుగౌడ్, నిమ్మన గొట్టి సైదులు, అంతటి అంజయ్య, మేడి విజయ్ కుమార్, మేకల శివ, ఐతగోని మల్లికార్జున్ గౌడ్,బొడ్డుపల్లి రమేష్, మద్దెల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# శంకరాచారి సంతాపం తెలిపిన నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 08** మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన రాగిపని శంకరాచారి అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఆ గ్రామ మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకరాచారి మృతి కుటుంబానికి తీరనిలోటు అని, కుటుంబ సభ్యులకు అన్ని విధాలు అండగా ఉంటామని తెలుపుతూ మల్గ బాలకృష్ణ, వార్డు సభ్యులు దాసోజు కోటి రూ.10,000/ ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో 4వార్డు సభ్యులు దాసోజు బిందు కోటి, 7 వార్డు సభ్యులు, స్థానికులు కడగంచి మంజుల శంకర్, కొమ్ము అశోక్,గాదె లింగయ్య, మిర్యాల రమేష్, కొమ్ము శంకర్. కొమ్ము సాయి, గంట సైదులు, కేషు,దయ్యాలా స్వామి,బద్దుల శంకర్, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# శంకరాచారికి నివాళులర్పించిన నాయకులు



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 08** చెరువుగట్టు గ్రామానికి చెందిన రాగిపని శంకరాచారీ అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ గురువారం శంకరాచారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మాజీ ఎంపిటిసి మేకల రాజిరెడ్డి. భవిష్యత్తు అవసరాలకు తమ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.పరామర్శించిన వారిలో కమ్మంపాటి వెంకటయ్య, బాలం బిక్షం, రేగట్టే వెంకట్ రెడ్డి, గుంటి నరేష్, మేకల కరుణాకర్ రెడ్డి, గౌరీదేవి నర్సింహ, దేండే శంకర్, మేక ఆంజనేయులు, వంటెపాక రాంబాబు, పొడిచేటి రాము, పరశురాములు, దాసోజు హరిశంకర్, వనం మోహన్ బాబు, రామలింగయ్య, తదితరులు ఉన్నారు.

# బాధితుల ఇండ్ల ఒక్క ఇటుక కదిలించినా సహించం

**నోటీసుల పేరుతో కాంగ్రెస్ కపట నాటకాలు. పైసా ఖర్చు లేకుండా కోర్టుకెళ్లే బాధ్యత బిఆర్ఎస్ దే**

కోదాడ, జనవరి 8, ప్రభాతవార్త:

ఐదు దశాబ్దాలుగా అన్ని రకాల పన్నులు చెల్లిస్తూ జీవిస్తున్న నిరుపేదల ఇండ్లను తొలగించేందుకు ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, బాధితులకు అండగా పైసా ఖర్చు లేకుండా టిఆర్ఎస్ కోర్టుకెళ్లి న్యాయం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బాధితులకు భరోసా ఇచ్చారు. గురువారం కోదాడ పట్టణ పరిధిలోని సాయిబాబా థియేటర్ వీధిలో చెరువును ఆక్రమించుకున్నారంటూ గ్రీన్ ట్రిబ్యునల్ నుండి నుండి నోటీసులు అందుకున్న బాధితుల ఇండ్లుతిరుగుతూ ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన ప్రతి



సందర్భంలోనూ కాంగ్రెస్ ఏదో ఒక పేరు మీద ప్రజలను భయభ్రాంతులను చేస్తుందని, కపట నాటకాలు ఆడుతుందని అందులో భాగంగానే ఈ నోటీసుల జారీ అన్నారు. తిరిగి వారిని మభ్యపెట్టినట్టు నటించి ఓట్లు దండుకోవడానికి ఈ ఎత్తుగడని విమర్శించారు. 1100 ఎకరాలు విస్తీర్ణం ఉన్న కోదాడ పెద్ద చెరువును బడాబాబులు అధికారుల అండదండలతోనే ఆక్రమించుకున్నారని, వారిపై చర్యలు తీసుకోకుండా రోజువారి కూలి చేసుకొని పైసా పైసా కూడా పెట్టుకుని కొనుక్కున్న నిరుపేదలను ఆక్రమణదారులంటూ నోటీసులు ఇవ్వడం శోచనీయమన్నారు. ఆక్రమణలకు మున్సిపాలిటీ వారే బాధ్యులని బాధితుల పక్షాన వారే కోర్టుకెళ్లాలన్నారు. ఇంటి పన్ను, నాలా పన్ను, కరెంటు పన్నులు చెల్లించేటప్పుడు అధికారులకు ఆక్రమణ ఎందుకు గుర్తుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. బాధితుల ఇళ్ళ ఒక్క ఇటుక కదిలించిన ఊరుకునేది లేదని, పైసా ఖర్చు లేకుండా బి ఆర్ ఎస్ ఏ కోర్టుకెళ్లి న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.. ఆయన వెంట టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయీమ్ మాజీ కౌన్సిలర్లు చింతల నాగేశ్వరరావు మామిడి రామారావు మేదర లలిత వెంకట్ టిఆర్ఎస్ నాయకులు గట్ల కోటేశ్వరరావు కర్ల సుందర్ బాబు ఉపేందర్ చీమ శ్రీను రాజేష్ చలిగంటి వెంకట్ పట్టణ నాయకులు ఉన్నారు.




## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.



.. కోదాడ, జనవరి 8, ప్రభాతవార్త:

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని రంగా థియేటర్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా త్యేక వాహన తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులను లక్ష్యంగా చేసుకుని తనిఖీలు నిర్వహించగా, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నవారు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పెద్ద సంఖ్యలో పట్టుబడ్డయన్నారు. మొత్తం 50 ద్విచక్ర వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడవడం, నెంబర్ ప్లేట్ లేకపోవడం వల్లప్రమాదాలుజరుగుతున్నాయని, ఇవి చట్టపరమైన నేరాలని ట్రాఫిక్ ఎస్ఐ స్పష్టం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, తప్పనిసరిగా లైసెన్స్ తీసుకుని, వాహనాలకు నెంబర్ ప్లేట్ అమర్చుకుని, హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలతో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరహరి, బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్ భద్రాచలం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



మునగాల, జనవరి 8, ప్రభాతవార్త :

రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోదాడ ఎంవిఐ రాజ మహమ్మద్, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం న్యూ ప్రజ్ఞా హై స్కూల్ లో జాతీయ రోడ్డు భద్రత మాసత్స వాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమా నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినిత్యం రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతూ విలువైన తమ ప్రాణాలను పోగొట్టుకోవటమే కాకుండా తమను నమ్ముకున్న తమ కుటుంబాల భవిష్యత్తును కూడా నాశనం చేసుకుంటున్నారని అదేవిధంగా ఎంతోమంది వివిధ ప్రమాదాలలో అంగవైకల్యానికి గురై జీవితాంతం నరకయాతన అనుభవిస్తూ వారి కుటుంబాలను పోషించుకోవడానికి కూడా సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపరిస్తుందని అన్నారు. పాఠశాల దశ నుండి విద్యార్థులు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా ప్రతి



పాఠశాలలో విద్యార్థినివిద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు తమ ఇంటి వద్ద తమ కుటుంబ సభ్యులకు రోడ్డు భద్రత చర్యల గురించి తెలియజేయాలని వారు తెలిపారు, ప్రధానంగా రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకపోవడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ సీటు బెల్టు ధరించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణమని, కావున ప్రతి ఒక్కరు విధిగా రోడ్డు భద్రత నియమ నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ, హెల్మెట్ ,సీటు బెల్టు ధరించి వాహనాలు నడుపుతూ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని వారు తెలిపారు, అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్, మోతే ఎస్సై అజయ్, నూ ప్రజ్ఞా హైస్కూల్ కరస్పాండెంట్ కాచాని కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బంధం బ్రిడ్జిపై గుంతను పూడ్చిన ఆటో డ్రైవర్లు



అనంతగిరి జనవరి 08 ప్రభాత వార్త:

వెంకట్రామాపురం బంధం బ్రిడ్జిపై ఉన్న గుంతను పూడ్చాలని కోరుతూ ప్రజలు పలుమార్లు విన్నవించుకున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదు. దీంతో విసుగు చెందిన ఆటో డ్రైవర్లు తామే నడుం బిగించారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని వాయిలసింగారం నుండి కోదాడ రహదారి మధ్య గల వెంకట్రామాపురం బంధం బ్రిడ్జిపై ప్రమాదకరమైన గుంతను ఆటో డ్రైవర్లు సొంత ఖర్చులతో కాంక్రీట్ పోసి పూడ్చి, తాత్కాలిక మరమ్మత్తులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూస్థానిక మోకాళ్ళ లోతు గుంత ఉండడం మూలంగా ఆటోను సక్రమంగా నడవలేక పోతున్నామని, ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలిక మరమ్మత్తులను 5వేల సొంత ఖర్చులతో స్వయంగా ఆటో డ్రైవర్లను కలిసి చేశామని తెలిపారు. వర్షా కాలంలో వరద ఉధృతికు భంధంపై ప్రమాధకరంగా మారుతుందనీ దీని కారణంగా వాహనాల రాకపోకలు స్తంభించిపోతున్నాయి అన్నారు. ప్రభుత్వం వెంటనే బ్రిడ్జిని నిర్మించి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు.

## సమగ్ర సేంద్రియ సాగు క్షేత్రం సందర్శన

నడిగూడెం, జనవరి 8, ప్రభాతవార్త

:కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ రాజేంద్రనగర్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులకు ఐదు రోజుల సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజైన గురువారం రైతుల బృందం సిరిపురం గ్రామంలో సమీకృత సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర సందర్శన చేసినట్లు కే.వి. కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. గ్రామ రైతు వశీకర్ల శేషు కుమార్ 1.5 ఎకరం లో సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ, ఉద్యాన పంటలు, గొర్రెలు, నాటు కోళ్ల పెంపకం, గడ్డిజాతి పంటలు వంట్ల తోటలలో సమగ్ర సేంద్రీయ వ్యవసాయ విధానాలను పాటించి రైతులకు ఆదాయాన్ని పెంచే విధానాన్ని రైతులకు వివరించడం జరిగిందన్నారు. తరువాత కే.వి.కే మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ పాల్గొని, జీవామృతం, ఘన జీవామృతం, వేస్ట్ డీకంపోజర్ వర్మి కంపోస్ట్, తయారుచేసుకొని వాడటం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోని భూసార పెంచుకోవచ్చని ప్రాక్టికల్ గా తయారు చేసి తెలియజేశారు. సేంద్రీయ పద్ధతిలో వివిధ రకాల కషాయలు అగ్నిస్త్రం, దశపర్ణి కషాయలు, నీమాస్త్రం తయారీ చేసి వాటి ఎలా చీడపీడలని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు ఎ.కిరణ్ పి.అక్షిత్ సాయి, అభ్యుదయ సేంద్రియ రైతు వి. శేషు కుమార్ గారు, సిరి ఫౌండేషన్ చైర్మన్ ఎం.గోపయ్య 45 మంది రైతులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, జనవరి 8, ప్రభాతవార్త:

2026 27 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టి, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. అదేవిధంగా 6 నుంచి 9 వ తరగతి వరకు ఎస్సీ, ఎస్టి గురుకులాల్లో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 21 దరఖాస్తులకు తుది గడువు అని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న జరుగుతుందని పేర్కొన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 100 రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

మునగాల, జనవరి 8, ప్రభాతవార్త :

2026 27 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టి, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను దరఖాస్తులు చేసుకోవాలని మునగాల ప్రిన్సిపాల్ జి. శ్రీరామ్ తెలిపారు. అదేవిధంగా 6 నుంచి 9 వ తరగతి వరకు ఎస్సీ, ఎస్టి గురుకులాల్లో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 21 దరఖాస్తులకు తుది గడువు అని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న జరుగుతుందని పేర్కొన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 100 రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.



# 9న జరిగే జీపు జాతాను జయప్రదం చేయండి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 8:**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని నేడు 9వ తేదీ శుక్రవారం హాలియాలో జీపు జాత ప్రారంభమైతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. గురువారం హాలియాలోనీ సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వికసిత్ భారతి జి రాంజీ జాతీయ విత్తన మరియు విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై నాగార్జునసాగర్ నియోజకవర్గ లో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు జీపు జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న



విధానాలను దానివల్ల కలిగే నష్టాన్ని ప్రజలకి అడుగడుగునా వివరిస్తూ జనవరి 19న జిల్లా కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామిక వదలు రాజకీయాల కతీతంగా ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జటావత్ రవి నాయక్, రేబిల్లి వెంకటేశ్వర్లు, కాట్నం వెంకటయ్య, అన్నెపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆకాంక్షలో ముందస్తు సంక్రాంతి సంబురాలు

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 8:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక ఆకాంక్ష ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించినారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థినుల మాతృమూర్తులు ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రంగులతో ముగ్గులు వేసి తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా ముగ్గులను అలంకరించారు. అనంతరం గెలుపొందిన మాతృమూర్తులకు కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ. 5116, ద్వితీయ బహుమతి రూ.3116, తృతీయ బహుమతి రూ.1116, కన్సోలేషన్ బహుమతి రూ.516 లు ఇద్దరికీ ముగ్గుల పోటీలలో పాల్గొన్నా ప్రతి ఒక్కరికీ ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో



డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు, ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ కరీం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రాణభద్రతను కాపాడుకోవాలి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 8:**

ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రాణ భద్రతను కాపాడుకోవాలని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు హాలియాలో నో హెల్మెట్ నో పెట్రోల్ నినాదంతో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం ఎంతో కీలకమని ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ పెట్టుకుని వాహనాలను నడపాలన్నారు. అనంతరం మిర్యాలగూడ రోడ్డులోని పెట్రోల్ బంకును సందర్శించి హెల్మెట్ ధరించకుండా వచ్చే ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదు అని స్పష్టం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఒక ఆలయ పూజారిని ప్రత్యేకంగా అభినందించి ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పలువురికి సూచించారు. అంతకుముందు హాలియా పోలీస్ స్టేషన్ నుంచి ప్రధాన వీధుల్లో హెల్మెట్ ధరించి పోలీస్ సిబ్బందితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్, నిడమనూరు ఎస్సై సురేష్, హాలియా, నిడమనూరు పోలీస్ స్టేషన్లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్లో రికార్డుల పరిశీలన: హాలియా పోలీస్ స్టేషన్లో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు గురువారం పలు రికార్డులను పరిశీలించారు. సంవత్సర కాలంలో పోలీస్ స్టేషన్లో కేసులు వాటి పురోగతి, సీసీ కెమెరాల నిర్వహణ, రౌడీ షీటర్ల పై నిఘా, జిల్లా పోలీసు యంత్రాంగం ఇస్తున్న ఆదేశాలపై అమలు చేస్తున్న తీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అదేవిధంగా ఆయా పోలీస్ సిబ్బందికి ఉండాల్సిన కిట్లను పరిశీలించారు. వారి వెంట హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హెల్మెట్ లేకపోతే పెట్రోల్ బంద్"నో హెల్మెట్ నో పెట్రోల్

**తిరుమలగిరి సాగర్ )జనవరి 08 ప్రభాతవార్త:**

మండలం లోని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో పెట్రోల్ బంకుల్లో ఇంధనం పోయవద్దని తిరుమలగిరి సాగర్ ఎస్ఐ వీరశేఖర్ స్పష్టం చేశారు.గురువారం మండల కేంద్రంలోని స్థానిక పెట్రోల్ బంకును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బంక్ నిర్వాహకులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు:"నో హెల్మెట్ నో పెట్రోల్" నినాదాన్ని పక్కాగా అమలు చేయాలని ఎస్ఐ ఆదేశించారు. హెల్మెట్ లేకుండా వచ్చే వాహనదారులకు పెట్రోల్ పోయడం వల్ల వారిని ప్రమాదంలోకి నెట్టినట్లు అవుతుందని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని బంక్ యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రాణరక్షణే ప్రథమ కర్తవ్యం:అదే సమయంలో పెట్రోల్ కోసం వచ్చిన వాహనదారులతో ఎస్ఐ ముఖాముఖి మాట్లాడారు. రహదారి ప్రమాదాల బారి నుంచి ప్రాణాలను కాపాడుకోవడానికి హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. "హెల్మెట్ ధరించడం మీ రక్షణ కోసమే తప్ప, పోలీసుల కోసం కాదు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు



# నాగార్జున సాగర్ వార్త

## మోడీ ప్రభుత్వ విధానాలపై ప్రచార జాతను జయప్రదం చేయండి

**పెద్దవూర జనవరి 8 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు సంఘం ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 8 నుండి 17 వరకు జరిగే ప్రచార జీపు జాతను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. గురువారం పెద్దవూర మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు.29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాసిందని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రామచంద్రయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు దోరేపల్లి మల్లయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు తరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**పెద్దవూర జనవరి 8 ప్రభాత వార్త**



నాయవాణికుంట గ్రామ వాస్తవ్యులు కీ.శే చీమట కృష్ణ యాదవ్ పెద్దకర్మ కార్యక్రమంలో గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి పాల్గొని చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో నాయవాణికుంట ఉప సర్పంచ్ నడ్డి నాగరాజు యాదవ్, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, నడ్డి బాలరాజు యాదవ్,శ్రీనివాస్,చింత అనిల్,పర్వేదుల రాజు(ఆర్.కె యూత్),షేక్ ముస్తాఫ,మహేష్,బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్ మరియు నాయవాణికుంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**పెద్దవూర జనవరి 8 ప్రభాతవార్త**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పెద్దవూర ఎస్సై వై ప్రసాద్ అన్నారు. గురువారం నో హెల్మెట్ నో పెట్రోల్ పై మండల కేంద్రంలోని హెచ్ పిపెట్రోల్ బంక్ లో పోలీస్ సిబ్బంది హెల్మెట్ పెట్టుకొని పెట్రోల్ పోయించుకునే వాహనదారులకు పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు గిరి సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ యోగి లోకేష్ రెడ్డి మహేష్,సైదులు అర్జున్ ,వెంకన్న కృష్ణయ్య, వాహనదారులు తదితరులు ఉన్నారు

## నూతన గ్రామపంచాయతీ భవనం కి భూమి పూజ

**హాలియా (తిరుమలగిరి సాగర్) జనవరి 08 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సీతలతండా గ్రామపంచాయతీ నూతన భవనం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 20 లక్షల రూపాయల తో మంజూరి కాగా భవన నిర్మాణంకి గురువారం మార్కింగ్ వేయనైనది ఇట్టి కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సైదులు గ్రామ సర్పంచ్ ఇస్లావత్ అంబానీ బాలు నాయక్ బాలు మాజీ సర్పంచ్ ఇస్లావత్ చందు నాయక్ ఉపసర్పంచ్ పాండు నాయక్, వార్డ్ మెంబర్లు శ్రీరాములు రామచంద్రు వెంకటయ్య తండా నాయకుడు శ్రీను నాయక్ దాసు నాయక్ ఇంకా ధన్సింగ్ తండా గ్రామ సర్పంచ్ ధనావత్ దీప్, సింగ్ నాయక్ పంచాయతీ కార్యదర్శి సతీష్ ఇస్లావత్ కపుర మరియు వార్డ్ నెంబర్ లక్ష్మీ ్మ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**మర్రిగూడ, జనవరి 08 (ప్రభాతవార్త)**

:కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న విధానాలను నిరసిస్తూ గురువారం మర్రిగూడ మండలం మేటి చందాపురం ఇందుర్తి గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎర్పుల యాదయ్య మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకువస్తోందని ఆరోపించారు. ఒకవైపు ప్రజా సంక్షేమం పేరిట మాటలు చెబుతూనే, మరోవైపు కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రూపాయల లాభాలు చేకూర్చే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్మికుల రక్షణ కోసం ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను హరించారని అన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో తీసుకువచ్చిన



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 100 రోజుల పని కల్పించాల్సి ఉండగా, ప్రస్తుతం రోజుకు రూ.307 వేతనం ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం భరించాలనే నిబంధన ఉండగా, ఇప్పుడు మోదీ ప్రభుత్వం 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రాలు భరించాలనే కొత్త విధానాన్ని తీసుకురావడం అన్యాయమని అన్నారు. అలాగే ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచి ‘వికసిత్ భారత్’ పేరుతో కొత్త చట్టం తీసుకురావడం కార్మికులు, వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం చేస్తుందని హెచ్చరించారు. వేతనాల కోడ్–2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ల ద్వారా కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా తక్కువ జీతాలతో పనులు చేయించుకునే పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికే కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, వలసలను నివారించే విధానాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులకు సంబంధించి కార్పొరేట్ సంస్థల ఆధీనంలో విత్తనాల సరఫరా జరిగేలా చట్టాలు తీసుకురావడం సరైంది కాదని, రైతులు తమకు నచ్చిన రేట్లకు విత్తనాలు కొనుగోలు చేసే స్వేచ్ఛ ఉండాలని అన్నారు. అలాగే విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలనే డిమాండ్‌తో జరుగుతున్న దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా జనవరి 19న నల్లగొండలో జరిగే ముగింపు సభకు వేలాదిగా తరలిరావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు ఎర్పుల దుర్గమ్మ, ఇందిరమ్మ, ప్రమీల, మాధరమ్మ, లప్పంగి యాదమ్మ, సువర్ణ, హంస తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేస్తా...

**చింతపల్లి, జనవరి 8, ప్రభాతవార్త:**



ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకొని పాలకవర్గంతో మమేకమై గ్రామాభివృద్ది లక్ష్యంగా పని చేసి పరిష్కరిస్తామని చింతపల్లి గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో 12 వ వార్డ్ లో పైప్ లైన్ లీకేజ్ కావడంతో వార్డు ప్రజలు తన దృష్టికి తీసుకురాగా గురువారం ఆ పైప్ లైన్ ని మరమ్మతులు చేయించి నట్టు తెలిపారు. గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చి ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, 12వార్డ్ మెంబర్ చెట్లపల్లి స్వాతి ప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, ముషావర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద విగ్రవిష్కరణ ఆహ్వానం



**చింతపల్లి, జనవరి 8, ప్రభాతవార్త :**

నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామం వీటి నగర్ (మాల్ )లో జూలై 12న స్వామి వివేకనంద జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని గురువారం హైదరాబాదులో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత అధ్యక్షులు భోజనపల్లి నరసింహమూర్తి, అదేవిధంగా విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్ లను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథులను ఆహ్వానించేందుకు వెళ్లిన వారిలో మాల్, మర్రిగూడ ప్రఖండ అధ్యక్షులు సందు పట్ల రాజేష్ సాగర్, బిజెపి జిల్లా నాయకులు కనిగిరి గోవర్ధన్, సందు పట్ల లక్ష్మణ్ సాగర్, కుకుడాల వినీత్, తోకల స్వామి తేజ్. తదితరులు వారిని కలిసిన వారిలో ఉన్నారు.

## మహా పాదయాత్ర చేసిన అయ్యప్ప స్వాములకు ఘన సత్కారం



**చింతపల్లి, 8, ప్రభాతవార్త :**

అయ్యప్ప మహా పాదయాత్ర చేసి వచ్చిన స్వాములకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు మహాపాదయాత్ర చేసి 36 రోజుల తర్వాత తిరిగి ఇంటికి వచ్చిన సందర్భంగా గురువారం చింతపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి ఎక్స్ రోడ్డు మహా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా సన్మానం చేశారు. అక్కడినుండి శిరిడి సాయి సన్నిధానం వరకు స్వాములు పాదయాత్ర చేశారు. గోశాల లో గోమాతను దర్శించిన అనంతరం సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయిబాబా ఆశీస్సులు తీసుకున్నారు. చింతపల్లి శిరిడి సాయి ట్రస్ట్ చైర్మన్ ధనుంజయ శబరిమల మహా పాదయాత్ర చేసిన స్వాములను శాలువా కప్పి ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు భరత్ స్వామి, మహేష్, శివ, రాధాకృష్ణ, శ్రవణ్ , ఇబ్రహీంపట్నం మాల్ అయ్యప్ప స్వాములు, చింతపల్లి గురుస్వాములు రాములు, గోవిందు గిరి , ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు అయ్యప్ప ట్రస్ట్ సభ్యులు భక్తులు ఉన్నారు.

## రేషన్ డీలర్లు నిర్వహణ చేత కాక పోతే రాజీనామా చేయండి

**చండూరు, జనవరి 8 ప్రభాతవార్త:**



చౌక ధరల దుకాణాల నిర్వహణ లో ఆలసత్వం, నిర్లక్షయం పనికి రాదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ రేషన్ డీలర్లను హెచ్చరించారు. గురువారం ఆయన చండూరు లో గల రేషన్ దుకాణాల తనిఖీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు డీలర్లు బాధ్యతారాహిత్యంతో ఉండటం వల్ల ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రేషన్ డీలర్లు రేషన్ నిర్వహణ చేత కాక పోతే డీలర్ షిప్ కు రాజీనామా చేయడం ఉత్తమం అని సూచించారు. జాతీయ ఉత్పత్తి పథకం గౌరవప్రదమైన ఉపాధి అవకాశం అని అన్నారు. కార్డు దారులను వి ఐ పి లు గా గౌరవించాలని సూచించారు. కనీస సమాచారం ఇవ్వకుండా రేషన్ దుకాణంను మూసి ఉంచితే కేసు నమోదుకు వెనకాడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## సన్ షైన్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు...



**చండూరు, జనవరి 8, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీ లో గల సన్ షైన్ పాఠశాల లో సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగను ముగ్గుల పోటీలు పతంగుల పోటీలు, హరిదాసుల, గంగిరెద్దుల వేషధారణలు, రైతు కుటుంబం వేషధారణ లో విద్యార్థినీ విద్యార్థులు అలరించారు. వివిధ రకాల రంగులతో విద్యార్థినులు రంగ వల్లులను తీర్చిదిద్దిన విధానం అబ్బురపరిచింది. విద్యార్థులు గాలిపటాలను ఆకాశంలో ఎగురవేస్తూ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదే విధంగా హరిదాసుల వేషధారణ, గంగిరెద్దుల వేషధారణ, రైతు కుటుంబం వేషధారణలో విద్యార్థులు అద్భుతమైన కళా ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో గ్రామీణ వాతావరణాన్ని ఏర్పాటు చేసి సంక్రాంతి పండుగను భోగి మంటల ద్వారా ఎలా జరుపుకుంటారనే విషయాన్ని విద్యార్థిని విద్యార్థులకు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ , ప్రిన్సిపాల్ రవికాంత్, రమేష్, లతీఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు అందజేత



**చండూరు, జనవరి 8, ప్రభాతవార్త :**

మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో చండూరు మండలం లోగల వివిధ గ్రామాలకు చెందిన 57 మంది లబ్ధిదారులకు రూ.1809000ల చెక్కులు మంజూరయ్యాయి. గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారము కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, చొప్పరివారిగూడెం గ్రామ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్. పుల్లెంల గ్రామ సర్పంచ్ ముక్కాముల వెంకన్న, కొండాపురం గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్, ఉప సర్పంచ్ సరికొండ ముత్యాలు, మాజీ సర్పంచులు యాదయ్య, సైదులు, మాజీ ఎంపీటీసీ బొమ్మరగొని యాదయ్య, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సోము లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాల జనార్దన్ రెడ్డి, నగేశ్, ఎలక్షన్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, వంగూరికిషన్, పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీలో పిచ్చికుక్క స్వైర విహారం..

## 12 మందికి గాయాలు...

**. చండూరు, జనవరి 8, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గురువారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. రెండవ వార్డు లో



గల పోస్ట్ ఆఫీస్ , కస్తాల రోడ్డు సమీపంలో వివిధ పనుల గూర్చి వచ్చిన వివిధ గ్రామాల వారితో పాటు మున్సిపాలిటీకి చెందిన 12 మంది పై దాడి చేసి గాయపరిచింది. గమనించిన స్థానికులు వారిని చండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుక్క కాటుకు గురైనవారికి వైద్య సిబ్బంది యాంటి రేబిస్ వాక్సిన్ ఇచ్చి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం 10 మందిని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ప్రభుత్వ వైద్య అధికారి మాస రాజు తెలిపారు. కొందరు స్థానికులు పిచ్చి కుక్కను పట్టుకొని చంపేసినట్లు తెలిపారు.

# కన్నుల విందుగా కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

### నేడు శ్రీ పుష్పయాగం, ఏకాంత సేవ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 08** స్వయంభు నారసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నవి. నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం షాపల్లి గ్రామంలో స్వయంభుగా వెలిసినటువంటి అత్యంత మహిమాన్వితమైన శ్రీశ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల విందుగా కొనసాగుతున్నవి. అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా స్వామివారి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా బుధవారం ధోపోత్సవం జాతర నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కారంపొడి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో ధోపోత్సవం జాతర యొక్క విశిష్టతను భక్తులకు వివరిస్తూ ఆద్యంతం ఆధ్యాత్మికతతో కార్యక్రమం కొనసాగింది. అనంతరం భక్తులు స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాలలో స్వామిగౌడ్, ఏర్పుల స్వామి, గోలి సాగర్ రెడ్డి, నిత్య సాయి



రెడ్డి, సాయి రెడ్డి, నవీన్, సతీష్, అఖిల్, శివరాం, యాదయ్య, ప్రదీప్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలలో భాగంగా నేడు స్వామి వారి సన్నిధిలో శ్రీపుష్పయాగం, ఏకాంత సేవ నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

# వృధా ఆహారం వినియోగం నివారణ

**కట్టంగూర్, జనవరి 8, ప్రభాతవార్త,**

వృధా ఆహార వినియోగాన్ని అరికట్టడం మనందరి సామూహిక బాధ్యత అని లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్ అన్నారు. వృధా ఆహారం వినియోగంపై లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి వెంట ఉన్న హోటల్ యజమానులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెళ్లిళ్లు, శుభకార్యాలు, హోటళ్లు, ఫంక్షన్ హాల్స్, వేడుకలలో టన్నుల కొద్దీ ఆహారం చెత్తబుట్టల్లో పడేస్తున్నారు. ఇది ఒకవైపు ఆకలి బాధలతో ఉన్న పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఏటా కోట్ల రూపాయల విలువైన ఆహారం వృధా అవుతుందన్నారు. అదే సమయంలో లక్షలాది




మంది రోజుకు ఒక పూట ఆహారం కోసం కూడా ఇబ్బంది పడుతున్న వారు ఎంతోమంది ఉన్నారని అని తెలిపారు ఈ విరుద్ధ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. వృధా ఆహారాన్ని నివారించడానికి అవసరమైనంత మాత్రమే వండడం, వడ్డించుకోవడం, మిగిలిన ఆహారాన్ని అవసరమైన వారికి చేరవేయడం వంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫంక్షన్ హాల్స్, హోటళ్లు, కేటరింగ్ నిర్వాహకులు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మిగిలిన భోజనాన్ని అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, రాత్రి ఆశ్రయ కేంద్రాలకు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలి. "ఆహారం వృథా చేయకూడదు" అనే భావనను ప్రతి కుటుంబంలో అమలు చేస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుంది. ఆకలి లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్ కల్లూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి పోగుల రాములు, బసవోజు వినోద్ కుమార్, గోషిక ఉమాపతి, మంగదుడ్ల శ్రీనివాస్, చెరుకు శ్రీనివాస్, ఎలుక ప్రసాద్ ఉన్నారు.

# ప్రారిశుద్ధ్య కార్మికులకు పండుగ కానుక

### గ్రామ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి

### ఎమ్మెల్యే



**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 08** నార్కెట్పల్లి పట్టణంలోని పి వి ఆర్ శ్రీ చేతన స్కూల్ నార్కట్ పల్లి ఆధ్వర్యంలో నార్కట్ పల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ఆత్మీయ సత్కార మహోత్సవం, పారిశు ద్ధ్య కార్మికులకు సంక్రాంతి పండుగ కానుక కిట్ పంపిణి కార్యక్రమానికి వ్యవహారకర్త డా. పుచ్చాకాయల సునీత వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్ పల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గానికి మనం నిద్రాలేవక ముందే వీధులను శుభ్రపరుస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత 4 సంవత్సరాలు గా ఈ పాఠశాల యాజమాన్యం సంక్రాంతి పండుగ కానుక కిట్టు ను ర్నాష్ట్ర లో ఎక్కడ లేని విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటు వంటి పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, విద్యార్థులను, తల్లుదండ్రులను అభినందించారు. గ్రామ పంచాయతీ



సర్పంచ్ జెర్రిపోతుల భరత్ మాటకు కట్టుబడి ఉండే నాయకుడని, ప్రజల యొక్క మౌళిక సదుపాయలను కల్పించి ప్రజల మన్నలను పొందాలని కోరారు. పాఠశాల విద్యార్థులు, తల్లితండ్రులు వేసినటువంటి సంక్రాంతి ముగ్గులను తిలకించి అభినందించారు. స్కౌట్ విద్యార్థులు ఆహుతులకు ఘన స్వాగతం పలికారు. పాలక వర్గానికి ఎం ఎల్ ఏ వేముల వీరేశం చేతుల మీదుగా తలపాగా, పూలదండలు, శాలువాల తో సత్కరించి జ్ఞాపికను అందచేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో నార్కట్ పల్లి సర్పంచ్ జెర్రిపోతుల భరత్ కుమార్, ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి తెలుగు రాష్ట్రల ప్రధాన కార్యకర్త యానాలా ప్రభాకర్ రెడ్డి, ట్రస్మా జిల్లా నాయకులు యర్ర శంభులింగా రెడ్డి, మాజీ ఎం పి పి పబ్బత్ రెడ్డి వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు ఉషయ్య గౌడ్, సట్టు సతయ్య, వివిధ గ్రామాల గ్రామ సర్పంచ్ లు, నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పురప్రముఖులు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ప్రత్యేకం గా అలరించాయి.




# ఎల్లారెడ్డిగూడెం సామాజిక వర్గానికి స్వామివారిని సేవించే భాగ్యం కలగాలి..

**... నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 08**



అందరి దేవుడైన పరమేశ్వరుడు తన కొండపైకి వచ్చే ప్రతి భక్తుని ప్రార్థనను పూర్తి చేస్తూ వారికి కొంగు బంగారంగా నిలిచినటువంటి నల్లగొండ జిల్లా, నార్కెట్పల్లి మండలం, చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి ఆలయ చైర్మన్ గా ఆర్యవైశ్యునికి ఒక్కసారైనా అవకాశం ఇవ్వాలని మండల ఆర్యవైశ్యులు రెడ్డి సామాజిక వర్గం కోరుకుంటున్నారు. దశాబ్దాల కాలంగా ఆర్యవైశ్యులకు రెడ్డి సామాజిక వర్గానికి ఈ అవకాశం దక్కలేదు. ప్రజా ప్రభుత్వంలో ఈసారైనా వారికి అవకాశం దక్కుతుందో ఏమో వేచి చూడాలి అని కోరుకుంటున్నారు. ఆలయ చైర్మన్ గా తమ కంటే తమకు అవకాశం దక్కాలని ఎంతోమంది నాయకులు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను కలిసి తమ అభ్యర్థనను విని పిస్తూ ఉన్నారు. ఎల్లారెడ్డిగూడెం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ తరఫున గ్రామానికి చెందిన నంద్యాల మధుసూదన్ రెడ్డికి ఈసారి అన్నా పాలకమండలిలో పదవి ఇవ్వాలని కోరుకుంటుండగా అదే గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు వాస నగేష్ కూడా పాలకమండలిలో పదవి వస్తే బాగుంటుందని ఆర్యవైశ్యులు అభిప్రాయ పడుతున్నారు. గ్రామాలకు చెందిన నాయకులు తమదైన శైలిలో ఈ పదవి కోసం తమ ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. చివరకు పరమేశ్వరుడు ఎవరిని కరుణిస్తాడో వేచి చూడాలి మరి......

# వాహనదారులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాము

### : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**చిట్యాల, జనవరి 8, ప్రభాతవార్త** సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలంగాణ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని జాతీయ రహదారి పై నిర్మిస్తున్న వందన పనులను, సర్వీస్ రోడ్లను జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలసి పరిశీలించారు. ఎన్ హెచ్ ఏ ఐ పి డి శ్రీనివాసరావుకు, పోలీసు సిబ్బంది పలు సూచనలు చేశారు. ఏప్రిల్ నాటి వరకు వంతెన పనులు పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లకు ఆదేశించారు. నల్లగొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, మండల, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలి

### ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి కళాశాల పరిశీలన

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 08** రాబోయే వార్షిక పరీక్షలకు చదువులో వెనకబడిన విద్యార్థులను యాక్షన్ ప్లాన్ తయారుచేసి పరీక్షలకు సంసిద్ధం చేయాలని ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి డిప్యూటీ సెక్రటరీ భీమ్ సింగ్ అన్నారు. గురువారం స్థానిక పభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి డిప్యూటి సెక్రెటరీ భీమ్ సింగ్ పరిశీలించారు. విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత పెంచే విషయంపై అధ్యాపకులకు 40 రోజుల యాక్షన్ ప్లాన్ తయారుచేసి రాబోయే వార్షిక పరీక్షలకు చదువులో వెనుకబడిన విద్యార్థులను సంసిద్ధం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో రాబోయే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల పరికరాల కొనుగోలు కోసం 50,000/ ప్రభుత్వం నుంచి మంజూరు చేశారని తెలిపారు. ప్రాక్టికల్స్, సి.సి కెమెరాలు, రికార్డ్స్, స్టడీ అవర్స్ తరగతులను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను ఉపయోగించి మంచి ర్యాంకు సాధించాలి అని సలహాలు,



సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలాజీ, అధ్యాపకులు, నడింపల్లి వెంకటేశ్వర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

నల్గొండను మోడల్ సిటీగా చేయాలనే సంకల్పంతో ఉన్నాం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






**నల్గొండ రూరల్ జనవరి 08, ప్రభాతవార్త:** మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు విద్యతోపాటు, క్రీడలు ముఖ్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ పట్టణంలోని చర్లపల్లి వద్ద ఉన్న విపస్య పాఠశాలలో నిర్వహించనున్న 2 రోజుల అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. మనిషి చురుకుగా ఉండడానికి క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు. కొన్ని పాఠశాలలు అధిక జీపీఏలు సాధించాలన్న లక్ష్యంతో విద్య పైన దృష్టి సారిస్తున్నాయని, క్రీడల పట్ల కూడా దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే ప్రైవేటు విద్యా యాజమాన్యాలు పేద విద్యార్థులకు ఎల్లవేళలా సహాయం అందించేలా చూడాలన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని, ఓడిన వారు బాధపడకూడదని మరోసారి పట్టుదలతో ఆడి గెలుపు సాధించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో భాగంగా ఒక్కొక్కటి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ఎల్బీసీ వద్ద నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల భవనం నిర్మాణంలో ఉందని తెలిపారు. తరగతి గదులు, డార్మెంటరీ, డైనింగ్, కిచెన్, క్రికెట్ ఫుట్బాల్ స్టేడియంలతో ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా వీటిని నిర్మిస్తున్నామని, వచ్చే సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభం అవుతాయని మంత్రి తెలిపారు. పాఠశాల/ కళాశాల వదిలిన వెంటనే ఉద్యోగం వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం వీటిని రూపొందిస్తున్నదని, ప్రతి విద్యార్థి జీవితంలో రాణించేలా చదువుకోవాలని కోరారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు అవుతున్నందున భవిష్యత్ లో నల్గొండ ను స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేస్తామని, ఆర్ అండ్ బి ద్వారా 200 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, 700 కోట్ల రూపాయలతో పట్టణంలో భూగర్భ డ్రైనేజీ నిర్మిస్తున్నామని, నల్గొండను హైదరాబాద్ కు మోడల్ గా చేయాలనే సంకల్పంతో ఉన్నట్లు మంత్రి తెలిపారు .ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 12 కోట్ల రూపాయలతో నల్గొండ పట్టణంలోని బొట్టుగూడ ప్రాథమిక పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందని, త్వరలోనే ఈ పాఠశాల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దైనందిన జీవితంలో క్రీడలు చాలా అవసరమని, శారీరకంగా, మానసికంగా ఉండేందుకు క్రీడలు తోడ్పడతాయని అన్నారు. ప్రభుత్వం తరఫున విద్యార్థులకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, ఓడిన, గెలిచినవారు క్రీడలను సమానంగా తీసుకోవాలన్నారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ , డిటిసి వాణి, పాఠశాల యాజమాన్యం, తదితరులు ఉన్నారు.

# బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

అడిషనల్ ఎస్పీ రమేష్ ఇటుక బట్టీల యాజమాన్యాలు,

నిర్వహులకు బాల కార్మిక చట్టాలపై అవగాహన





**నల్గొండ టౌన్ జనవరి 08, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ మరియు లేబర్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇటుకబట్టీల యాజమాన్యాలు, నిర్వహులతో అవగాహనా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, అలాగే జిల్లా పరిధిలోని ఇటుకబట్టీల యాజమాన్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాల లోపు పిల్లలను ఏరూపంలోనైనా పనిలో పెట్టుకోవడం పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యాజమాన్యాలపై బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటుకబట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు చదువు, ఆరోగ్యం, భద్రత కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని పేర్కొంటూ, పిల్లలను పనిలో పెట్టకుండా ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్నట్లు సమాచారం అందిన పక్షంలో, పోలీస్ శాఖ మరియు లేబర్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి సంబంధిత యాజమాన్యాలపై చైల్డ్ లేబర్ యాక్ట్, జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థకు పూర్తిగా చెక్ పెట్టేందుకు ప్రజలు కూడా బాధ్యతగా సహకరించాలని, ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్లైన్ లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు వెట్టి చాకిరీకి గురవుతున్నట్లు లేదా బాలకార్మికులుగా పనిచేస్తున్నట్లు ఎక్కడైనా గమనించినట్లయితే, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ, వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారి హరిత, మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అరుంధతి, ఏ.హెచ్.టి.యూ ఎస్ఐ రంగారెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ల పాత్ర కీలకం

ఎంపీడీవో ఎల్. చంద్రమౌళి

**పెద్ద అడిశర్లపల్లి,08 జనవరి ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని ఎంపీడీవో ఎల్ చంద్రమౌళి అన్నారు గురువారం నాడు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నూతన సర్పంచులను ఆయన ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు, మొక్కల పెంపకం పారిశుద్ధ్య నిర్వహణ, ఉపాధి పథకం తదితర పనులపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆయన సూచించారు, కార్యదర్శులు, సర్పంచ్ లు సమన్వయం చేసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జయశ్రీ, ఏపీఓ శ్రీనివాస్, ఎంఈఓ వెంకటయ్య, తిరుపతి రెడ్డి, రవితేజ, అన్ని గ్రామాల సర్పంచులు, మండల అభివృద్ధి కార్యా లయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు ప్రారంభం

జాతీయ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన

: ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి





**నల్గొండ టౌన్ జనవరి 08, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో (స్వయం ప్రతిపత్తి) సోషల్ సైన్స్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన ఐ సి యస్ యస్ ఆర్ యస్ ఆర్ సి మరియు పిఎమ్ ఉషా వారి ఆర్థిక సహకారంతో మొదటి రోజు జాతీయ సదస్సును ముఖ్య అతిథి ఐ.సి.యస్.యస్.ఆర్ యూ.ఆర్.సి. డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్ రెడ్డి, సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ కు చెందిన కీలక ఉపన్యాసకుడు సిహెచ్ కృష్ణారెడ్డి, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ శాఖ విభాగాధి పతి, అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.కృష్ణా రెడ్డి, జాతీయ సదస్సు డైరెక్టర్ డాక్టర్ మును స్వామి, కన్వీనర్ డాక్టర్ అదే మల్లేశం, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బట్టు కిరీటం, ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగ్ కోటయ్య తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ సదస్సును ప్రారం భించారు . “వికసిత్ భారత్ 2047, స్ట్రాటజీస్ అండ్ చాలెంజెస్“ అనే అంశం పైన జరిగిన జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ బి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న 4.5 ట్రిలియన్ ల ఆర్థిక వ్యవస్థ ను వికసిత్ భారత్ లో భాగంగా 40 ట్రిలియన్ ల ఆర్థిక వ్యవస్థగా మార్చడం సవాళ్ళతో కూడుకొని ఉన్నది. అయినప్పటికీ దాన్ని సాధించాలని పేర్కొన్నారు. అలాగే ఐసిఎస్ఎస్ఆర్ వారి సహకారాన్ని డిగ్రీ కళాశాలలు ఉపయోగించుకొని పరిశోధనలు చేయాలని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ కు చెందిన కీలక ఉపన్యాసకుడు సిహెచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న వికసిత్ భారత్ 2047లో ప్రతి పౌరుడు భాగస్వామి అయి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్ది వికసిత్ భారత్ లక్ష్యాలను నెరవేర్చాలని అన్నారు. ఈ రోజు జరిగిన సెమినార్ లో వివిధ రాష్ట్రాల్లో ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు మరియు రాష్ట్ర స్థాయి విశ్వ విద్యాలయాల ప్రొఫెసర్స్ అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ తదితరులు పరిశోధనాత్మక వ్యాసాలు సెమినార్ లో ప్రజెంట్ చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంతటి శ్రీనివాస్, అకాడమిక్ కోఆర్డినేటర్ సంతృప్తిని నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డా. జ్యోస్న, సోషల్ సైన్స్ టీచింగ్ స్టాఫ్ హబీబ్, దినేష్, డాక్టర్ అంకుష్, నాగరాజు, హస్రత్ బేగం, కళాశాల బోధన బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రీవెన్స్ కు భారీగా తరలివచ్చిన ప్రజలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం మధ్యాహ్నం నుంచి కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ ఉద్యోగవాణి కార్యక్రమానికి ప్రజల నుంచి భారీగా వినతులు అందాయి. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి గురువారం నిర్వహించే ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ముఖ్యంగా ధరణి వ్యవస్థలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, సంబంధిత అధికారులను పిలిపించి సుమారు 80 ఫైళ్లను క్లియర్ చేశారు.అలాగే బొమ్మల రామారం మండలం మర్యాల గ్రామంలో సమాధుల స్థలాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారనే వినతి అందడంతో, జిల్లా కలెక్టర్ వెంటనే



సంబంధిత బొమ్మల రామారం తహసీల్దార్‌కు ఫోన్ చేసి కబ్జా చేసిన స్థలాన్ని తక్షణమే స్వాధీనం చేసుకొని గ్రామ ప్రజలకు అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు.

## నవజాత శిశువు మృతి

**బీబీనగర్, జనవరి 8 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయం లో వదిలివేసిన శిశువును బుధవారం డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. కానీ దురదృష్టవశాత్తు చికిత్స పొందుతూ ఆ శిశువు



గురువారం అర్ధరాత్రి మృతి చెందినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు గురువారం తెలిపారు. పాప హార్ట్ బీట్ తగ్గడం, చలిలో వదిలివేసిన కారణంగా శిశువు శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల పాప మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారని నర్సింహారావు తెలిపారు. పాపను వదిలివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర ఆలయం లో బుధవారం తెల్లవారుజామున అప్పుడే పుట్టిన పాపను వదిలివేసిన వారిని పోలీసులు వెంటనే గుర్తించాలని, వారిపై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షి ంచాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్, మరియు అధికారులు చూడాలని ఆయన కోరారు. టిప్పర్లు సీజ్

## ఐదు గంటల ఆందోళన హైడ్రామా

**యాదాద్రి భువనగిరి, జనవరి 8**

:మదర్ డైరీలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం, పాల బిల్లుల బకాయిల సమస్య చివరకు చైర్మన్ పదవికి ఎసరు పెట్టింది. గత కొన్ని నెలలుగా పాడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులు, కొనసాగుతున్న ఆందోళనలు, అంతర్గత విభేదాల నడుమ మదర్ డైరీ చైర్మన్‌గా ఉన్న గుడిపాటి మధుసూదన్ రెడ్డి గురువారం సాయంత్రం తన పదవికి ఎట్టకేలకు రాజీనామా చేశారు.హయత్‌నగర్‌లోని మదర్ డైరీ ప్రధాన కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సుమారు ఆరు గంటల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సుమారు 100 మంది పాడి రైతులు, మాజీ చైర్మన్లు, వివిధ పాల సొసైటీ చైర్మన్లు కార్యాలయం ఎదుట భారీగా ఆందోళన చేపట్టారు. "పాల బిల్లులు చెల్లించాలి", "మదర్ డైరీని కాపాడాలి", "చైర్మన్ రాజీనామా చేయాలి" అంటూ నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.బకాయిలే మూలకారణం..పరిశీలిస్తే, మదర్ డైరీ వద్ద పాడి రైతులకు సంబంధించిన పాల బిల్లులు నెల తరబడి పెండింగ్‌లో ఉండటమే ఈ ఆందోళనకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. చిన్న, సన్నకారు రైతులు పాల ఆదాయంపైనే ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలయ్యారు. బ్యాంకులు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ఒత్తిడి పెరగడంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.హైడ్రామా.. చివరకు రాజీనామా....ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో కొంతసేపు హైడ్రామా చోటుచేసుకుంది. చైర్మన్‌ను నిలదీయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. చివరకు రైతులు, డైరెక్టర్ల ఒత్తిళ్లకు తలొగ్గిన గుడిపాటి మధుసూదన్ రెడ్డి గత్యంతరం లేని పరిస్థితుల్లో తన చైర్మన్ పదవికి రాజీనామా చేసి కార్యాలయం నుంచి వెళ్లిపోయారు.అత్యవసర డైరెక్టర్ల సమావేశంచైర్మన్ రాజీనామా అనంతరం మదర్ డైరీలో అత్యవసర డైరెక్టర్ల సమావేశం నిర్వహించారు. మొత్తం 15 మంది డైరెక్టర్లలో 14 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. చిట్యాల సొసైటీ చైర్మన్, మదర్ డైరీ డైరెక్టర్ కర్నాటి జయశ్రీ ఉప్పల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా రామన్నపేట మండలం నిధాన్‌పల్లి గ్రామానికి చెందిన మందాడి ప్రభాకర్ రెడ్డిని మదర్ డైరీ నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనను సత్కరించి అభినందించారు.నూతన చైర్మన్ హామీలు...నూతన చైర్మన్ మందాడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, పాడి రైతులకు న్యాయం చేయడమే తన ప్రథమ లక్ష్యమని తెలిపారు. సంక్రాంతి లోపు రెండు పాల బిల్లులు రైతులకు చెల్లిస్తామని, మిగిలిన బకాయి బిల్లులను దశలవారీగా వేగంగా విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మదర్ డైరీ ఆర్థిక పరిస్థితిని సమీక్షి ంచి, పారదర్శక పాలన తీసుకొస్తామని తెలిపారు.చైర్మన్ రాజీనామాతో రైతుల్లో కొంత ఊరట వ్యక్తమవుతున్నప్పటికీ, హామీలు అమలైతేనే పూర్తిస్థాయి నమ్మకం ఏర్పడుతుందని పలువురు రైతులు వ్యాఖ్యానించారు.

## ఇద్దరిపై కేసు నమోదు

**మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త**

అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం లో ప్రభుత్వ భూమిగా ఉన్న గుట్టల నుంచి పర్మిషన్ లేకుండా మట్టిని తరలిస్తున్నారని మైనింగ్ అధికారుల ఫిర్యాదు మేరకు 7 టిప్పర్లను పట్టుకుని స్టేషన్ కు తరలించినట్లు చెప్పారు. టిప్పర్ల యజమానులు నేరేడుచర్లకు చెందిన అప్పిరెడ్డి, భీమారం గ్రామానికి చెందిన లింగయ్య ల పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ఆలగడప నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని యజమానులు మాజీద్, మచ్చ

## స్నేహపూర్వక పోటీ తత్వంతో లక్ష్యాలను చేరుకోవాలి

**త్రిపురారం,జనవరి 8. ప్రభాతవార్త:.**



విద్యార్థులు విద్యతోపాటు తమ అభిరుచిలకనుగుణంగా ఉన్న అంశాలలో స్నేహపూర్వక పోటీ తత్వంతో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని కంప సాగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికంటి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పాఠశాలలో గ్రూపుల ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులను సివి రామన్, శకుంతల దేవి, అబ్దుల్ కలాం,రవీంద్రనాథ్ ఠాగూర్ అను నాలుగు గ్రూపులుగా విభజించి ఆయా గ్రూపులకు కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ నియమించి వారికి బ్లేజర్స్, గ్రూప్ పత కాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపులుగా విభజించబడిన విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా ఎన్నుకున్న పలు అంశాలలో పలువురికి స్ఫూర్తిదాయకంగా మెరుగైన ప్రతిభ సాధించాలన్నారు.

## తెలంగాణ యువజన సంఘము క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్యాపేట టౌన్, జనవరి 08, ప్రభాతవార్త:**

గురువారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం లో ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రచురించిన తెలంగాణ యువజన సంఘము నూతన క్యాలెండర్ 2026ని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో సమాజం లో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటం చేయడం, నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం కోసం వివిధ దశలలో ఉద్యమం చేయడాన్ని అభినందించారువిద్యార్థి, యువకులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని, సమాజం లోని అవలక్షణాలకు గురి కాకుండాసమాజ శ్రేయస్సు కై పాటు పడాలని ఈ సందర్భంగా అన్నారుతెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.ఉచిత నాణ్యమైన విద్య మెరుగైన ఉచిత వైద్యం ప్రభుత్వం అందించాలని, సూర్యాపేట జిల్లా లో అనుమతులు, అర్హతలు లేకుండానే పుట్ట గొడుగులుగా ప్రయివేట్ విద్య



సంస్థ లు, ప్రయివేట్ హాస్పిటల్స్ పుట్టుకొస్తున్నాయనిప్రయివేటు విద్య సంస్థలలో, ప్రయివేట్ హాస్పిటల్స్ లలో అధిక ఫీజుల నియంత్రణ కోసంఈ ఆర్థిక సంవత్సరం విద్య సంవత్సరం ఆరంభం లోనే పాఠశాలలు పునః ప్రారంభ సమయంలోనే జిల్లా ప్రభుత్వ ఉన్నత అధికారులు " ఫీజు రెగ్యులేషన్ కమిటీ" వేసి అధిక ఫీజులను నియంత్రించాలని అన్నారు. విద్య వైద్యం లో అవినీతి కి.. సహకరించే ప్రభుత్వ అధికారులు ప్రమాదంఅని పిలుపునిచ్చారుఈ కార్యక్రమం లో కర్రే సత్యనారాయణ, భాషిపంగు సునీల్, ఏనుగు సంతోష్ రెడ్డి పోరెళ్ల విప్లవ్ కుమార్, గుగులోతు సురేష్ నాయక్, ధరవాత్ శివ, నాయకులు వడ్డెపల్లి నరేష్, దారావత్ వెంకటేష్ నాయక్, నకిరేకంటి సందీప్, బానోత్ నవీన్, బోడ పవన్ , శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి గ్రామ పంచాయతీలో తొలి గ్రామ సభ నిర్వహణ

**జాజిరెడ్డిగూడెం, జనవరి 08 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని అర్వపల్లి గ్రామ పంచాయతీలో మొట్టమొదటి గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉపసర్పంచ్ మామిడి శ్రీను, పాలకవర్గ సభ్యులు సాయిని కళమ్మ, వీరాస్వామి, మామిడి మల్లేష్, నోముల కార్తీక్, మేడి సంపత్, పులిచర్ల స్నేహ ప్రభు, కడెం మానస యాదగిరి, లింగంపల్లి యశోద, అంకిరెడ్డి ప్రవీణ్, మాచర్ల రేణుకతో పాటు కార్యదర్శి నవీన్ రెడ్డి, బిల్ కలెక్టర్ సాయిని యాగనందం, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వీధిదీపాల సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, మౌలిక వసతులు, పారిశుద్ధ్యంపై విస్తృతంగా చర్చించి, గ్రామానికి అవసరమైన అత్యవసర అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు.

## కళాకారుల పోరు దీక్షను జయప్రదం చేయండి

**సూర్యాపేట టౌన్, జనవరి 08, ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ తలపెట్టిన హలో కళాకారుడా చలో హైదరాబాద్ ఉద్యమ కళాకారుల పోరుదీక్ష కరపత్రాన్ని గురువారం జిల్లా కేంద్రం లో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అభ్యుదయ చిరంజీవి ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం ఆడి పాడినటువంటి కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని గత పది సంవత్సరాలుగా ఉద్యమించిన కళాకారులకు గత ప్రభుత్వం 550 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర కోసం అహర్నిశలు శ్రమించిన నిజమైన ఉద్యమ కళాకారులకు అన్యాయం చేసిందని అన్నారు. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 1000 మందికి సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టి అధికారం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న కళాకారులను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకనే ఉద్యోగాల సాధన లక్ష్యంగా 20వ తారీకు ఇందిరా పార్క్ కళాకారుల పోరు దీక్ష నిర్వహించబడుతుందని అన్నారు.కళాకారులకు మద్దతు ఇవ్వడానికి సామాజిక ఉద్యమాల పితామహుడు మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి పాముల కృష్ణయ్య కంకణాల అంజి గురజాల క్రాంతి పాముల కృష్ణయ్య జల్ల సువర్ణ పోలంపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త**

వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయాన్నిచ్చే వ్యవసాయాలు బంధ రంగాలలో ప్రధానమైన పశు సంపద,జీవాలను పరిరక్షి ంచుకునేందుకు వాటికి ముందస్తుపు వ్యాధి నివారణ టీకాలను వేయించుకునేందుకు ఏర్పాటుచేసిన ఉచితపశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ పశువర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి అన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ !! పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని సుబ్బారెడ్డి గూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన గోపాలమిత్ర పశు వైద్య శిబిరం లో స్థానిక సర్పంచ్ కందుల సైదులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేదెలు,దూడలకు మెట్టల నివారణ మందులతో పాటు జీవాలకు షీ ఫాక్స్ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఆయా పశువులు,జీవాలకు ముందస్తుపు వ్యాధి నివారణతో పాటు ఆరోగ్యకరమైన పశు సంపద జీవాలతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చ న్నారు. 48



గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యం అందించడంతోపాటు 33 దూడలకు నట్టల నివారణ మందులు స్థా తాపించారని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గా రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, ఉప సర్పంచ్ జెట్టి చంద్రయ్య, వెటర్నరీ లైవ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది నాగరాజు, సుభాన, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, గోపాల మిత్రులు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, శ్రీను, సందీప్,హరికృష్ణ, నాగరాజు తదితరులున్నారు.

# కేటీఆర్ అనుచిత వ్యాఖ్యల పట్ల యూత్ కాంగ్రెస్ నిరసన

**మిర్యాలగూడ, జనవరి 8. ప్రభాతవార్త:.**

లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి లపై బారాస కార్య నిర్వాహ అధ్యక్షులు కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాజీవ్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో కేటీఆర్ చిత్రపటానికి ఉరివేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారాసహాయంలో పాలన గాలికి వదిలేసి కుటుంబ పాలన సాగించిన బారాస ప్రభుత్వ నియంత్రించుకోవడం వల్ల ప్రజాస్వామ్యం ఖూనీ చేయబడిందని ప్రజా సంక్షేమం మర్చి కమిషన్లకు కక్కుర్తి పడి రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ సికిందర్, సతీష్ నాయుడు,



కోదాటి అనిల్, జాస్తి అమర్ చౌదరి, రహీముద్దీన్ పాష, ఇమ్రాన్, జబ్బర్ సింగ్, కిషన్ నాయక్, సోను, కరీం తదితరులున్నారు.

## వ్యవసాయ అధికారులు రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలి

**మిర్యాలగూడ,జనవరి 8 ప్రభాతవార్త**

వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్ అన్నారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో సురేంద్రమోహన్ చేతుల మీదుగా తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2026 డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం సురేంద్రమోహన్ మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈకార్యక్రమంలో నల్లగొండ



జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఏ.డి.ఏ రామారావు, వ్యవసాయ అధికారులు ముని కృష్ణయ్య, కీర్తి, కిషోర్ నాయక్, మిర్యాలగూడ ఏ.డి.ఏ ఇంచార్జి ధీరావత్ సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ

**మాడుగులపల్లి, జనవరి 08ప్రభాత వార్త**



కేంద్రంలో, గత 11 సంవత్సరాలుగా ప్రజల హక్కులను కాలరాస్తున్నదని, రాష్ట్రల హక్కులను హరిస్తూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రభుత్వ రంగా ఆస్తులను, ప్రయివేటు సంస్థలకు, వ్యక్తులకు అప్పగిస్తూ, పేదల పొట్ట గోడుతుందని, బీజేపీ అత్యంత ప్రమాధాకరమైన 4 లేబర్ కొడ్ లైన, విత్తన సవరణ చట్టం, వి బి జి రామ్ జి వంటి చట్టం, విద్యుత్ సవరణ చట్టాలను తీసుకురావడం, దేశ ప్రజల హక్కులను హరించడమేనని, కావున బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు, కనువిప్పు కలిగే వరకు, ప్రజా వ్యతిరేక చట్టాలను, ప్రజలపై రుద్దుతున్న బీజేపీ ప్రభుత్వానికి బుద్ది వచ్చేలా, సీపీఎం ఆధ్వర్యంలో నిరసనలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలని, అందులో భాగంగా మండలంలోని సీపీఎం నాయకులు రొండి శ్రీనివాస్, పుల్లెంల శ్రీకర్, దేవి రెడ్డి అశోక్ రెడ్డీల ఆధ్వర్యంలో రైతు కూలీలకు అవగాహన కల్పిస్తున్న సీపీఎం నాయకులు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు అభినందనలు. సర్పంచ్ వెంకట్ రెడ్డి

**మిర్యాలగూడ, జనవరి 8. ప్రభాతవార్త:**

జనహృదయనేత ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తెలంగాణ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ కమిటీ చైర్మన్ గా గురువారం గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామ సర్పంచ్ బెడుదూరి వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ కార్యనిర్వాక అధ్యక్షులు కంచుగంట్ల లింగయ్య యాదవ్ తో కలిసి ఆయనకు పుష్పగుచ్చమిచ్చి హా ర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన శంకర్ నాయక్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అనునిత్యం వారి శ్రేయస్సు కొరకు పనిచేసే ఆయన మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూది రెడ్డి శేఖర్ రెడ్డి, మచ్చ వెంకన్న, చింత రెడ్డి సైదిరెడ్డి, చెన్నా రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ తదితరులున్నారు.






## శంకర్ నాయక్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**మాడుగులపల్లి, జనవరి 08ప్రభాతవార్త**



తెలంగాణ ఆదివాసి,గిరిజన శాఖ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ గా, హైదరాబాద్ లోని గాంధీభవన్ లో గురువారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం, గాంధీభవన్ లో వారిని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించిన మాడుగులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ఆబంగా పురం గ్రామ సర్పంచ్ రాయంచు జానయ్య, గజలా పురం ఉపసర్పంచ్ ఉగ్గిడి సత్య నారాయణ, పూసల పాడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేపూరి సత్య నారాయణ, దైద కృష్ణ, సింగం కార్తిక్,చిలిపి రెడ్డి సుఖేందర్ రెడ్డి. తదితరులున్నారు.

## మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానం

**మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త**



జిల్లా స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో పట్టణం లోని బకలవాడ పాఠశాల విద్యార్థిని కే. మేఘన ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు ఏ.కరుణాకర్ రెడ్డి తెలిపారు. గురువారం పాఠశాలలో మేఘన ను అభినందించిన ఉపాధ్యాయులు నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు చిన్నయ్య, శ్రీదేవి, గిరిజ స్వాతి, బాలు, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నల్ల మేకల వెంకయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఆగమోత్కూర్ లో ఉచిత వైద్య శిబిరం

**మాడుగులపల్లి, జనవరి 08ప్రభాతవార్త**



కామినేని హాస్పిటల్ నార్కట్ పల్లి ఆధ్వర్యంలో, మండలంలోని, ఆగమోత్కూర్ గ్రామ పంచాయతీ నందు ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ అండెం రేణుక యాదయ్య ముఖ్య అతిధి పాల్గొని ప్రారంభించారువైద్య శిభిరంలో,బి పి,షుగర్, కీళ్ళ నొప్పులకు,కంటి చూపుకు,దమ్ము,ఆయాసం, ఇతర సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించినట్లు, డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఉషయ్య , సీపీఎం నాయకులు పతాని శ్రీను,గ్రామస్తులు ఉన్నారు.

# మత్తును వీడాలి.... చదువుకై కదలాలి....

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 08, ప్రభాతవార్త :**






యువత, విద్యార్థులు గంజాయి, క్రొకైన్, ధూమ పానం మద్యం వంటివి అలవాట్లను వీడ నాడి చదువులలో రాణించడానికి కదలాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ పిలుపు నిచ్చారు. గురువారం హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు లో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ సమాజానికి దిశా నిర్దేశకులు, ఉన్నత సమాజ నిర్మా తలు విద్యార్థులు, యువకులేనని వారు సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. మాదక ద్రవ్యాలను కలిగి ఉన్నా, అమ్మినా, కొనుగోలు చేసినా సేవించినా, చట్టంలో తీవ్రమైన నేరమని అలాంటి నేరానికి పాల్పడిన వారికి 20 సంవత్స రాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నదని అన్నారు. అందువల్ల మాదక ద్రవ్యాలను వినియోగిస్తూ విద్యార్థులు తమ బంగారు, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక స్థితి తీవ్రంగా దెబ్బతిని అనారోగ్యం పాలై అత్యంత చిన్న వయసులో నే మరణించవలసి వస్తుందని అందువల్ల యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. మీకు సమీపంలో ఎక్క డైనా మాదక ద్రవ్యాల వినియో గం జరుగుతున్నట్లుగా మీకు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసు లకు ఆ సమాచారాన్ని అందించి మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ వా రికీ విద్యార్థులు నడుం బిగించాలని విద్యార్థుల కు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, ఎస్ ఐ మోహన్ బాబు, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల అధ్యాప కులు, విద్యార్థులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొ న్నారు.

# బస్టాండ్‌లోకి బస్సుల రాకపోకలు కొనసాగించాలని విద్యార్థుల రాస్తారోకో



**నేరేడుచర్ల జనవరి8 ప్రభాతవార్త** నేరేడుచర్ల ఆర్ టి సి బస్టాండ్ లోపలికి బస్సుల రాకపోకలు కొన సాగించాలని డిమాండ్ చేస్తూ గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు కళాశాల ఎదుట జడ్చర్ల భద్రాచలం జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ కళాశాలకు కూతవేటు దూరంలో ఉన్న ఆర్ టి సిబస్టాండ్ లోనికి బస్సులు రాకుండా వెళుతున్నాయని దీంతో వివిధ గ్రామాల నుండి కళాశాలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పలుమార్లు మిర్యాలగూడ ఆర్ టిసిడిఎంకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకపోవడంతో రాస్తారోకో చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఆర్టీసీ బస్టాండ్ లోనికి బస్సుల రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు బస్టాండ్ స్థలదాత కొణతం ఆదిరెడ్డి విద్యార్థుల రాస్తారోకోకు మద్దతు తెలుపుతూ సుమారు ఏడు కోట్ల రూపాయల విలువైన తన సొంత స్థలాన్ని బస్టాండ్ నిర్మాణం కొరకు విరాళంగా ఇచ్చినా బస్సుల రాకపోకలు జరగక బస్టాండ్ నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ టిసి బస్సులు సులభంగా బస్టాండ్ లోకి వెళ్లడానికి రహదారిపై యూటర్న్ కల్పించాలని కోరారు, ఇరువైపులా పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించ పోవడంతో విషయం తెలుసుకున్న నేరేడుచర్ల ఎస్సై రవీందర్ పోలీస్ సిబ్బందితో తరలివచ్చి సంబంధిత అధికారులతో ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ రాస్తారోకో లో బిజెపి నాయకులు బాలా వెంకటేశ్వర్లు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలి

**నేరేడుచర్ల డిసెంబర్ 8 ప్రభాతవార్త**



సంక్షేమ బోర్డును బలోపేతం చేసి కార్మికులకు సంక్షేమ పథకాలను వెంటనే అందించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు అన్నారు, ఆయన గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను నేరేడుచర్లలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ. సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ప్రచురించడం ఎంతో గర్వకారణన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులందరికీ సామాజిక భద్రత, పెన్షన్,ప్రమాద బీమా కల్పించాలన్నారు, కార్మికుల నమోదు ప్రక్రియను సరిచేసి, ఆన్లైన్ లోపాల వల్ల లబ్ధిదారులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలన్నారు. కార్మికులంతా ప్రతి సంవత్సరం సభ్యత్వాలు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్,కోశాధికారి గుంజా రవీందర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొదమ గుండ్ల నాగేష్, సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కన్నుల పండుగగా శోభాయాత్ర



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 8, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ వేణుగోపాల సీతా రామచంద్రస్వామి ధనుర్మాస ఉత్సవంలో భాగంగా నిర్వహిం చే స్వామివారి శోభాయాత్ర గురువారం ఉదయం నుంచి అశేష భక్తుల నడుమ 9 వాహన ముల పై స్వామివారిని అధిష్టింప జేసి మంగళ వాయిద్యాలతో, కోలాట భజన బృందం, మంగళ హార తులతో అన్నమయ్య భజన మండలి కీర్తనలు, స్థానా చార్యుల వేదా చార్యుల మంత్రా లతో పట్టణ పుర వీధులలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద విని యోగం జరిపారు. ఈ కార్యక్ర మంలో ఆలయ గుజ్జుల కొండా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, సిఐ జి. చరమంద రాజు,ఎరగాని నాగన్న గౌడ్, కోటా సూర్య ప్రకా శరావు, తన్నీరు మల్లికార్జున్ రావు, గూడెపు శ్రీనివాస్, గుండా రమేష్, జక్కుల నాగేశ్వర రావు, గుండా ఫణి కుమారి, కంచర్ల అరవింద్ రెడ్డి, పొనుగుపాటి వాసు దేవరావు, అశోక్, దేవరం రవీందర్ రెడ్డి, ఎర్రంశెట్టి పిచ్చ య్య, ఎల్లావుల రాములు, అట్లూరి హరిబాబు, సీతయ్య, గల్లా వెంకటేశ్వర్లు, అమర్నాథ్ రెడ్డి, ఆకుల రాము బిక్షం,జూల కంటి ఉపేందర్, మమత స్థానా చార్యులు శ్రీనివాసచార్యులు, రంగ భట్టరాచార్యులు,భాస్కరా చార్యులు మురళీ కృష్ణమాచార్యులు, భక్తులు వందలాది మందిగా పాల్గొన్నారు




# వైభవంగా రాధాకృష్ణులకు తులసిదళాలతో అర్చనలు

**మేళ్ళచెరువు జనవరి 08 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో గురువారం ధనుర్మాస ఉత్సవ 24వ రోజు కార్యక్రమాలలో భాగంగా రాధాకృష్ణులకు తులసి దళాలతో అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 24వ పాశురగానం, పఠనం కార్యక్రమాలను వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణ మాచార్యులు, నరగిరినాథుని రాఘవాచార్యులు, నరసింహా చార్యులు,రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుం జయ శాస్త్రి, శివవిష్ణు వర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు,భట్టర్ శేషు,భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణ



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 08, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణం లోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం హుజూర్ నగర్ మున్సిపాల్టీ పరిధిలో అర్హులైన వారి నుండి దరఖాస్తు లను హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాల యం లో స్వీక రిస్తున్నట్లు ఆర్డీవో వి.శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ ఈరోజు నుండి ఈ నెల 20 వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఉదయం 10 .30 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. హుజూర్ నగర్ మున్సిపాల్టీ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వీఆర్డీ ప్రేమ్ కరణ్ రెడ్డి, కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ కవిత, ఆర్డీవో సుమంత్, హౌసింగ్ డీని జగన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**మేళ్ళచెరువు జనవరి 08 ప్రభాతవార్త:** స్థానిక మండల విద్యా కార్యాలయములో గురువారం రాష్ట్ర ఉపాధ్యాయసంఘ నూతన క్యాలండర్లను, డైరీలను మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి ఆవిష్క రించారు.ఈ సంధర్భముగా జరిగిన సభలో యం.ఇ.ఓ. మాట్లాడుతూ ఉపాధ్యా యులంతా విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రద్ధగా విద్యాబోధన చేయాలని పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య పెరిగేందుకు కృషిచేయాలని, మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా ఉండాలని కోరారు. ఈ కార్య క్రమాలలో జిల్లా సంఘబాధ్యులు పొనగండ్ల నారపరెడ్డి, రూప్లానాయక్, ఒరుగంటి నాగేశ్వరరావు, మండల సంఘబాధ్యులు సత్యప్రసాద్, శ్రీనివాస్, మధు, రామకోటేశ్వర రావు, పూర్ణిమ, వాసవి తో పాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత పశు గర్భకోశ పరీక్ష చికిత్స శిబిరం



**తుర్కపల్లి, జనవరి 8 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం శ్రీనివాసపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ పరీక్ష చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పశువులను ఈనెల తర్వాత మూడు నెలల్లో తిరిగి చూడు కట్టించుకోవాలని, కట్టని పశువులకు ఈ శిబిరంలో మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .ఈ శిబిరంలో 28 పశువులకు గర్భకోష వ్యాధులకు చికిత్స నిర్వహించడం జరిగిందని, 105 దూడలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామారావు పశువైద్య సిబ్బంది శేఖర్, రాఘవేంద్ర , శంషాద్దీన్, సూపర్వైజర్ భాను, గోపాలమిత్రలు వీరు ,బాలేష్, హర్ష, ప్రవీణ్, మహేష్ పాల్గొన్నారు

## పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించాలి



**తుర్కపల్లి, జనవరి 8 ప్రభాతవా ర్త**

పదవ తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో 100 ఉత్తీర్ణత సాధించాలని సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు రాబోవు వార్షిక పరీక్షల కోసం కార్యాచరణ ప్రణాళికను చర్చించి, సి గ్రేడు విద్యార్థుల అభివృద్ధి కోసం విలువైన సూచనలు అందజేశారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు ,ప్రధానోపాధ్యాయుడు, సర్పంచ్ తమ పిల్లల చదువులకు ఇంట్లో ఎలా తోడ్పడాలని దానిపై తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంపిసి చైర్మన్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## రాష్ట్రపతి నిలయంలో ఒగ్గు డోలు బృందం ప్రదర్శన



**ఆలేరు, జనవరి 8,ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన బండి రమేష్ ఒగ్గు డోలు బృందం అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. తెలంగాణ సాంప్రదాయ కళారూపమైన ఒగ్గు డోలు నృత్యం ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్న బృందం, రాష్ట్రపతి నిలయంలో ప్రదర్శన ఇవ్వడం గర్వకారణమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శనతో టంగుటూరు గ్రామం పేరు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## పలువురు నివాళులు...

**తల్లాడ, జనవరి 08, ప్రభాతవార్త**

మండల పరిధిలోని లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల రామకోటమ్మ చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. గురువారం ఆమె దశదిన కర్మ కావడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఎం నాయకులు నివాళులర్పించి, సీతారామిరెడ్డిని పరామర్శించారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**రాజాపేట జనవరి 8 ప్రభాతవార్త**

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చే ప్రత్యేకంగా ముద్రించబడిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను గురువారం రాజపేటలో ఆవిష్కరించారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా రాజపేట మండలంలోని సర్పంచులు పార్టీల బాధ్యులు మహిళా నాయకులు మాజీ ప్రతినిధులు యువకులు, కార్యకర్తలు బీర్ల అభిమానులు పాల్గొన్నారు. అనంతరం క్యాలెండర్ల పంపిణీ జరిగింది

## నామ ప్రచార శిరోమణి అవార్డు గ్రహీత శ్రీధర్ శర్మకు సత్కారం.



**రాజపేట జనవరి 8 ప్రభాతవార్త**

హరే రామ నామ జప యజ్ఞం 121 కోట్ల భాగస్వామ్యంలో ప్రధాన భూమిక పోషించిన అదరాసుపల్లి శ్రీధర శర్మ కు నామ ప్రచార శిరోమణి అవార్డుతో సత్కరించడం సంతోషంగా ఉందని మర్కుక్ రాజాపేట శాఖ ఆయనకు రుణపడి ఉందని రాజపేట భర్త జనులు అన్నారు. గురువారం అదరాసుపల్లి శ్రీధర శర్మను శాలువా పూలమాల తో సత్కరించిన సందర్భంగా మాట్లాడారు. 121 కోట్ల హరే రామ నామ జపంలో రాజపేట శాఖ భాగస్వామ్యం కావడం, 300 కోట్ల హరే రామ నామ జప యజ్ఞంలో కొనసాగడం ఆనందంగా ఉందని అందుకు అదరాసుపల్లి శ్రీధర శర్మ కారణమన్నారు. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసపల్లి శ్రీధర్ శర్మ రాజాపేట లో నంగునూరు రాజు అధ్యక్షతన శాఖ ఏర్పాటు చేయడంతో ఎంతో భక్తి భావం పెంపొందిందని, పిల్లలు పెద్దలు మహిళలు అన్ని కులాల వారు హరే రామ నామ జప యజ్ఞంలో పాల్గొంటున్నారని చెప్పారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం ప్రతి ఏకాదశి రోజు నగర సంకీర్తన ప్రతి సోమవారం రాత్రి జప యజ్ఞం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. రాజపేట తో పాటు సుమారు 60 కి పైగా శాఖలు ఏర్పాటు కావడం శ్రీధర శర్మ కృషి ఫలితమేనన్నారు . ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, మదర్ డైరీ డైరెక్టర్ సంధిలా భాస్కర్ గౌడ్, రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, ఉప్పల రమేష్, తదితరులు ఉన్నారు.

## బొగ్గుబట్టి లో బాల కార్మికులను అదుపులోకి తీసుకున్న స్మైల్ బృందం.....

**రాజాపేట జనవరి 8 ప్రభాతవార్త**

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామ సమీపంలోని బొగ్గుబట్టీలో కొనసాగుతున్న బాల కార్మికులను గుర్తించిన స్మైల్ బృందం అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఉదయం స్మైల్ బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టి బాల కార్మికులను అదుపులోకి తీసుకొని భువనగిరిలోని పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి, ఇలాంటి సంఘటనలు పునారావృతం కావద్దని హెచ్చరించారు.




## ప్రజలను మేలుకొలుపుతున్న మహిళా హరిదాసు రేపాక

**రాజాపేట, జనవరి 8 ప్రభాతవార్త**



ధనుర్మాసంలో రాజపేట లో మహిళా హరిదాసు రేపాక భాగ్యలక్ష్మి సంకీర్తనలతో ప్రజలను మేల్కొల్పుతూ ఆశీర్వాదం చేస్తున్నారు. తండ్రి రేపాక మురళి వారసత్వాన్ని పుచ్చుకొని వేకువజామున తండ్రి పాటలను ప్రత్యేకంగా మైకులో వినిపిస్తూ గ్రామంలో ఆటోలో తిరుగుతూ సంకీర్తనలు చేస్తున్నారు. చిన్న జీయర్ స్వామి బహుకరించిన తంబుర భాగ్యలక్ష్మి ఇంటింటికి తిరు గుతూ ఆశీర్వాదం చేయడంపట్ల ప్రజలుసంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అందుబాటులో 666 బస్తాల యూరియా...



**రాజాపేట, జనవరి 8 ప్రభాతవార్త :**

రాజపేట మండలంలో 666 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారిని పద్మజ గురువారం తెలిపారు. రేణికుంట పిఎసిఎస్ సొసైటీ, డీలర్ రైతు ఆగ్రోస్, బొందుగల సొసైటీ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఆధార్ కార్డు పాస్ పుస్తకం జిరాక్స్ తెచ్చి తీసుకవెళ్ళవచ్చునని తెలిపారు. నూతనంగా బొందుగల సొసైటీ ఆన్లైన్ రిజిస్టర్ అయిందని, ఈ సొసైటీలో యూరియా 20 టన్నులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ మేరకు రైతులకు బొందుగల సొసైటీ నుంచి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూడిగే పెంటయ్య గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెమల మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్ ,వెంకటేశం, రాజపేట మండల మీడియా కన్వీనర్ ఇంజ నరేష్, పుట్ట శేఖర్, బాల్ద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ' యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**రాజాపేట జనవరి 8 ప్రభాతవార్త**

రాజపేట మండల విద్యా వనరుల కేంద్రం ఎంఆర్సి వద్ద గురువారం టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ ఎంఈఓ చందా రమేష్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతు



ప్రభుత్వ పాఠశాలలు బలోపేతము చేయడానికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ డైరీ ఉపాధ్యాయులకు అన్ని రకాల జీవోలు సర్వీస్ నిబంధనలు తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాపోలు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి జూల మహేందర్ , జిల్లా బాధ్యులు జూకంటి కరుణాకర్ , సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయురాలు శ్రీలత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కార్యక్రమం

**తిరుమలగిరి జనవరి 8 ప్రభాతవార్త.**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అవగాహన పథకాలపై ఎల్ డి ఎం నాగప్రసాద్, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ నవీన్ కుమార్, ప్రజలకు అవగాహన కల్పించారు రోషిని వెల్ఫేర్ ఫౌండర్ షరీఫ్ ఉనిసా, డిస్టిక్ ఇండస్ట్రీ మేనేజర్ నరేష్, ఈ డి సి మేనేజర్ రాజు,,కొండలరావు మధుకర్ గౌడ్ ప్రజలకి పరిశ్రమల గురించి సలహాలు సూచనలు తీసుకున్నారు.ఆల్ రోషిని స్వచ్ఛంద సంస్థ వారు తిరుమలగిరిని మరియు చుట్టుపక్కల గ్రామాలను దత్తత తీసుకొని వారికి కావాల్సిన పరిశ్రమ పెట్టడానికి సహాయం అందిస్తామని తెలియజేశారు. ప్రజలకి తెలియని లోన్స్ విషయాలు, ప్రభుత్వ పథకాలు,గొర్ల పెంపకం,పౌల్ట్రీ ఫార్మ్స్, ఫ్యాషన్ గార్మెంట్స్, అగ్రికల్చర్ ఇండస్ట్రీ, రైతులకు సంబంధించిన లోన్స్ రికవరీ, వడ్డీ రేటు మరెన్నో విషయాలని ఎల్ డి ఎం నాగప్రసాద్ వివరించారు, డైరెక్టర్ నవీన్ కుమార్



,రాజు మరియు నరేష్ సలహాలు సూచనలు ప్రజలకి వివరించారు. ఈ లాంటి కార్యక్రమాలు చుట్టుపక్కల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు తిరుమలగిరి గ్రామ ప్రజలకి ఆల్ రోషిని సంస్థ వారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## డిటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**మోతె జనవరి 9 ప్రభాత వార్త.**

.డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్, డైరీ లను మోతె మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీఓ కృష్ణవంశీ, ఎంఈఓ గోపాల్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి పట్ల నిబద్ధతతో పాటు సామాజిక బాధ్యత తో పనిచేయాలని సూచించారు. అనంతరం మండల విద్యాధికారి గోపాల్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా అంకితభావంతో పనిచేసి మోతె మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షి ంచారు.డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకు సింహాద్రి



మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఆర్. నాగయ్య, ప్రధాన కార్యదర్శి పి. వీరాంజనేయులు, జిల్లా కౌన్సిలర్లు ఆనంతుల వెంకన్న, పరమేష్, కార్యదర్శులు జి. రమేష్, వి. రాంబాబు, బి. శ్రీనివాస్ చారి, బి. కాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**మోతె, జనవరి 9 ప్రభాత వార్త..**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని మండల విద్యాధికారి గోపాల్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని రావిపహాడ్ ప్రాథమిక పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన స్థాయిని పరిశీలించారు.అనంతరం గ్రామ సర్పంచి కోడి లింగయ్య తో కలిసి విద్యార్థుల ఫోటో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నాలుగో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా గురుకుల ప్రవేశ పరీక్షల కోసం శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచి కోటేష్, ప్రధానోపాధ్యాయులు నాయకపు పరమేష్, ఉపాధ్యాయులు అమృతా రెడ్డి, పాపిరెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన అర్వపల్లి సర్పంచ్

**జాజిరెడ్డిగూడెం, జనవరి 08 (ప్రభాత వార్త):**

అర్వపల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భైరబోయిన ఎల్లయ్య మామ, ఈదులూరు గ్రామానికి చెందిన నార్ల రాఘవులు మరణించడంతో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచెర్ల విద్యాసాగర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి



శ్రీను, వార్డు సభ్యులు మామిడి మల్లేష్, మేడి సంపత్, లింగంపల్లి సైదులు, నోముల కార్తీక్, సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజు, భైరబోయిన నాగేష్, పోలోజు మధు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం ప్రమాదకరం

**తిరుమలగిరి జనవరి 8 ప్రభాతవార్త**

ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు. తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలోని రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా గ్రామ ప్రజలకు వాహనదారులకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతోపాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని ఎస్సై సూచించారు. అనంతరం గ్రామ యువకులతో గ్రామపంచాయతీ నుండి జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు ఇటీవల రెండు ప్రమాదాలు జరిగిన సంఘటనలను చాలా దిగ్భ్రాంతి వ్యక్తం




చేశారు అక్కడే మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకన్న సైదులు శివరెడ్డి అంతయ్య గ్రామ ప్రజలు విద్యార్థులు యువకులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన అధికారులకు ఘన సన్మానం

**.నూతనకల్.. జనవరి 08 ప్రభాతవార్త.**

.నూతనకల్ మండల రైతు వేదిక నందు తుంగతుర్తి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు ఆదేశానుసారం నూతనకల్ మండల వ్యవసాయ క్వాలిటీ కంట్రోల్ ఇన్చార్జ్ అధికారిగా కృష్ణకాంత్, నూతనకల్ మండల వ్యవసాయ ఎక్స్టెన్షన్ ఇంచార్జ్ అధికారిగా భుషిగంపల జానయ్య లు గురువారం పదవి బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ,పై అధికారుల ఆదేశానుసారం వ్యవసాయ శాఖలో ప్రవేశపెట్టే అన్ని రకాల ప్రభుత్వ పథకాలను రైతుల వద్దకు తీసుకువెళ్లి వారికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.క్రింది స్థాయి సహ ఉద్యోగులతో,ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేస్తామని వారు తెలిపారు..దుకాణదారులు యూరియా కృత్రిమ కొరత సృష్టించరాదని,అన్ని రకాల లైసెన్సులు కలిగి ఉండాలని, ప్రభుత్వం సూచించిన రేట్ల ప్రకారమే విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు అమ్మాలని, లేనిపక్షంలో వారి లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దిర్శనపల్లి క్లస్టర్ ఏఈఓ మోనిక,మిర్యాల క్లస్టర్ ఏఈఓ భవ్య,మందుల షాపు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## యాదవ సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవం ఎన్నిక.

**తిరుమలగిరి జనవరి 8 ప్రభాతవార్త.**

తిరుమలగిరి పట్టణ యాదవులు కుల పెద్దలు అందరూ కలిసి సమావేశమై అందరూ ఆమోదముతో పట్టణ అధ్యక్ష కార్యదర్శి ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తిరుమలగిరి పట్టణ గౌరవ అధ్యక్షులుగా బేతులింగత్యిరుమలగిరి పట్టణ అధ్యక్షులుగాజక్కుల రమేష్ఉప అధ్యక్షులుగా కొమ్ము మధుప్రధాన కార్యదర్శిగాగాదరబోయిన వీరేష్సహాయ కార్యదర్శిగావేల్పుల లింగయ్య సోమ నరసక్కోశాధికారిగాఏనుగుల సత్తయ్య గార్లను గ్రామ కుల పెద్దల సమీక్షంలో బుధవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పయ్యముల వెంకన్న లింగన్న మాజీ సర్పంచ్ ఏనుగుల ఎర్రయ్య చిలకల లింగయ్య పనికిరా సోమయ్య యాదగిరి శ్యామ్ గంగాధర్ కోటిలింగం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## అంజయ్య గౌడ్‌కు రజక సంఘ నాయకుడు తాడూరి యాదగిరి నివాళులు

**జాజిరెడ్డిగూడెం, జనవరి 08 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం గ్రామ సీనియర్ గౌడ నాయకుడు బోల్లేపల్లి అంజయ్య గౌడ్ అనారోగ్యంతో గురువారం మృతి చెందడంతో మండల రజక సంఘ నాయకుడు తాడూరి యాదగిరి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తాడూరి ఆంజనేయులు, అయ్యన్న, సత్యనారాయణ, నాగయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఇందూర్తి వెంకటరెడ్డి

**జాజిరెడ్డిగూడెం, జనవరి 08 (ప్రభాత వార్త):**



తిమ్మాపురం గ్రామంలో గల్లి క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను గురువారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందూర్తి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, మాజీ ఎంపీపీ రత్నం మల్లేశం, ఎంఎన్ఓ కుంభం ప్రభాకర్, గుడిపెల్లి వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొనతం వెంకట్ రెడ్డి, నల్లగుంట్ల నాగేందర్, జీడి భాస్కర్, ఎడ్ల సతీష్, బొడ్డు శీను, బొల్లం ఉమేష్, ఎల్లంల ఉమేష్, కృపాకరు, ఎల్లెంల అవిలయ్య, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోల వెంకన్న కుటుంబానికి ఆర్థిక సాయం

**తిరుమలగిరి జనవరి 8 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామం లో ఈ మధ్యకాలంలో మరణించిన కోల వెం కన్న కుటుంబానికి తాటిపాముల గ్రామంలో చత్రపతి శివాజీ యువసేన యూత్ అధ్యక్షులు రేగుల అనిల్ ఉపాధ్యక్షులు కారిపోతుల మధు కార్యదర్శి రాంపల్లి నవీన్ ఆధ్వర్యంలో వారి యొక్క కుటుంబానికి 13000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో బీసు శ్రీకాంత్, దూదిమెట్ల ప్రవీణ్, దోర్నాల కృష్ణ, చెరుకు యాకస్వామి, ఇట్టబోయిన కుమారస్వామి, పాక ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

## టిప్పర్లు సీజ్ ఇద్దరిపై కేసు నమోదు

**మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త**

అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం లో ప్రభుత్వ భూమిగా ఉన్న గుట్టల నుంచి పర్మిషన్ లేకుండా మట్టిని తరలిస్తున్నారని మైనింగ్ అధికారుల ఫిర్యాదు మేరకు 7 టిప్పర్లను పట్టుకుని స్టేషన్ కు తరలించినట్లు చెప్పారు. టిప్పర్ల యజమానులు నేరేడుచర్లకు చెందిన అప్పిరెడ్డి, భీమారం గ్రామానికి చెందిన లింగయ్య ల పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ఆలగడప నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని యజమానులు మాజీద్, మచ్చ నారాయణస్వామిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## పిట్టలగూడెంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు కంపచెట్ల తొలగింపు

**గుర్రంపోడు, జనవరి 08, ప్రభాతవార్త:**

గుర్రంపోడు మండల పరిధిలోని పిట్టలగూడెం గ్రామంలో గురువారం పారిశుధ్య కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి ఈ పనులను దగ్గరుండి పర్యవేక్షి ంచి ప్రారంభించారు.గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా విస్తరించి వాహనదారులకు ఇబ్బందిగా మారిన కంపచెట్లను (ముళ్ల పొదలను) మరియు ప్రతి బజారులో పెరిగిన పిచ్చిమొక్కలను జేసీబీ మరియు కార్మికుల సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా అంటువ్యాధులు దరిచేరకుండా చూడవచ్చని, ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ పారిశుధ్య కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక అంబేద్కర్, గ్రామ కార్యదర్శి జగదీష్, ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మరబోయిన శంకర్ లు చురుగ్గా పాల్గొన్నారు. వారితో పాటు వార్డు సభ్యులు తిరందాస్ అంజమ్మ, పోలే బుజంగం, పోలే రాకేష్, పెరిక లలిత, పాసు శ్రీశైలం, పాలడుగు సైదమ్మ, బైరు మల్లేష్, కట్ట అంజమ్మ, పాలడుగు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## శిరస్త్రా నం వినియోగంపై అవగాహన అవసరం.



**త్రిపురారం, జనవరి 8. ప్రభాతవార్త:.**

శిరస్త్రానం( హెల్మెట్) వినియోగంపై ద్విచక్ర వాహన దారులతో సహా ప్రజలంతా అవగాహనతో కూడిన అప్రమత్తత వ్యవహరించి ప్రమాదాల బారి నుండి తమను తాము రక్షి ంచుకోవచ్చని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ప్రమాదాలను బారినపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు రోడ్డు భద్రత మాసో త్స వాల సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగాన్ని పెంచేందుకు చేపట్టిన నో హెల్మెట్ నో పెట్రోల్ అనే వినూత్న కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో స్థానిక పోలీసులతో కలిసి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిపై వాహనదారులు,పోలీస్ వారు హెల్మెట్లు ధరించి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాలతోర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం యమపా సంతో సావాసమేనని హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులను ఆపి వారికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలనే లక్ష ్యంతో హెల్మెట్ ధరిస్తేనే పెట్రోల్ పోయాలంటూ బంకు యజమానులకు తెలియజేసినట్లు తెలిపారు. హెల్మెట్ వినియోగం వల్ల వాహనదారుల ప్రాణాలే కాకుండా వారి కుటుంబ భవిష్యత్తు కూడా సురక్షి తమవుతుందన్నారు. హెల్మెట్ టు శ్రీరామ రక్షక భావించి ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా వినియోగించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ రెడ్డి, ఎస్ ఐ క్రైగూ రి నరేష్ తదితరులు ఉన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం

**త్రిపురారం, జనవరి 8. ప్రభాసవార్త:.**

మండలంలోని మాటూర్ 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రంలో కొత్త లెవెన్ కె.వి బ్రేకర్ పనులు జరుగుతున్నందున ఆ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 9న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ అన్ని రకాల వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పనుల వల్ల 11 కే వి ఎత్తిపోతలు, అంజనపల్లి హ ర్యా తండ ఫీడర్ పరిది లోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున గృహ, వాణిజ్య, వ్యవసాయ, పారిశ్రామిక వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి అధికారులకు సహకరించాలన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి8**



వార్షిక తనిఖీలో భాగంగా గురువారం నిడమనూరు పోలీస్ స్టేషన్ ను మిర్యాలగూడ డి.ఎస్.పి కే రాజశేఖర్ రాజు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను, కేసు ఫైళ్లను సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డితో కలిసి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. రిసెప్షన్ లిస్ట్ సంబంధించిన రికార్డులు మరియు ఇతర రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్, హెడ్ కానిస్టేబుల్ లు వెంకటేశ్వర్లు,కుంచెం యాదగిరిపోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు సామాజిక అవగాహన కల్పించాలి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 8:**



కేజీబివి, గురుకుల పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ తో పాటు సామాజిక అవగాహన కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. గురువారం పాఠశాలలోని హాలియాలోని కేజీబీవీ, గురుకుల పాఠశాలను సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ తరగతి గదిలో విషయ బోధనతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలని, పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలో స్టోర్ రూమ్, వంటగదిలను, భోజనం తయారు చేసే విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. వారి వెంట మండల విద్యాధికారి ముచ్చర్ల శీను, కేజీబీవీ ఎస్ఓ హైమావతి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లలిత తదితరులు ఉన్నారు.

## మెరుగైన విద్యుత్ సరఫరా లక్ష్యమే విద్యుత్ ప్రజా బాట

**త్రిపురారం,జనవరి 8. ప్రభాతవార్త:.**

గ్రామాలలో విద్యుత్ సమస్యల పరిష్కరించి మెరుగైన విద్యుత్తును వినియోగదారులకు అందించడమే లక్ష ్యంగా చేపట్టే విద్యుత్ అధికారుల ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. విద్యుత్ అధికారుల ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని లో క్య తండా లో సర్పంచ్ నేనావత్ జ్యోతి కాంతారావు విన్నపము మేరకు నిర్వహించిన కార్యక్రమంలో విద్యుత్ అధికారులు సిబ్బంది గ్రామంలోని విద్యుత్ నియంత్రికల వద్ద పిచ్చి మొక్కల తొలగింపు తో పాటు, ఏబీస్వి చ్చుల మరమ్మత్తులు, లూజు లైన్ల బిగింపు, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు, అంతర్గత స్తంభాల ఏర్పాటు తదితర పలు అంశాలను గుర్తించి వాటి పరిష్కారం కొరకు ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు. అన్ని రకాల వినియోగదారులు విద్యుత్ అధికారులు సిబ్బందికి సహకరించి విద్యుత్ పొదుపుతో పాటు, సకాలంలో బిల్లులు చెల్లించి సమస్త ఆర్థిక అభివృద్ధికి సహకరించి మెరుగైన సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ పవన్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, లైన్ మెన్ అశోక్ గ్రామస్తులు హనుమంతు నాయక్ స్వామి నాయక్ దత్తాత్రేయ తదితరులున్నారు.

## చౌటుప్పల్



## విద్యుత్ సమస్యపై అభ్యంతరాల స్వీకరన

**మోతె జనవరి 9 ప్రభాత వార్త..**



.మండలము లోని కొత్తగూడెం వ్యవసాయ భూముల మధ్య నిర్మిస్తున్న మంచినీటి సీసాల తయారీ పరిశ్రమకు గ్రామాల మధ్య నుంచి 11కేవీ విద్యుత్ లైన్ వేయడాన్ని మామిల్లగూడెం బుదవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసులు గురువారం మామిల్లగూడెం గ్రామాన్ని సందర్శించి, లైన్ వెళ్లే వీధులను పరిశీలించారు.అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారి అభ్యంతరాలను తెలుసుకున్నారు. గ్రామం మధ్య నుంచి విద్యుత్ లైన్ వేస్తే రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో పాటు భద్రతా సమస్యలు తలెత్తే అవకాశముందని గ్రామస్తులు తెలిపారు. గ్రామం వెలుపల నుంచే వ్యవసాయ భూముల మీదుగా లైన్ వేయాలని కోరారు. అలా చేస్తే లైన్ దూరం కూడా తగ్గుతుందని వివరించారు.గ్రామస్తుల నుంచి ఫిర్యాదు స్వీకరించిన ఎస్ఈ శ్రీనివాసులు, ప్రజల అభిప్రాయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామం బయట నుంచే వ్యవసాయ భూముల మీదుగా విద్యుత్ లైన్ వేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచి కొరివి నాగమణి వీరాస్వామి, డీఈ వెంకట కృష్ణయ్య, ఏడీఈ రాము నాయక్, దుశర్ల సత్యనారాయణ, మైనంపాటి గురువా రెడ్డి, కోడె హరిబాబు, గడ్డి కొప్పుల వీరారెడ్డి, ఎల్లారెడ్డి, గోవిందరెడ్డి, రమేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల నిరసన



**మిర్యాలగూడ,జనవరి 8 ప్రభాతవార్త**

ఎన్నడూ లేని ఒక దుర్మార్గం జైల్లలో మగ్గుతున్న ఖైదీలకు బెయిల్ ఇవ్వకుండా ఉండటాన్ని, వెనిజులపై ట్రంపు కర్ర పెత్తనానికి నిరసనగా ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎన్ ఎస్పీ క్యాంపు లోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏ నేరం చేయకుండా నిజాలు మాట్లాడినందుకు, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించినందుకు ముస్లిం లైతే మొత్తం వ్యవస్థ కక్షపూరితంగా వ్యవహారిస్తూ ఉన్నారని ఆరోపించారు. ఢిల్లీ అల్లర్ల కేసులో జైల్లో ఐదేళ్లుగా ఉన్న బెయిల్ ఇవ్వడంలో న్యాయ స్థానాలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రశ్నించినందుకుగాను జైళ్ళలో ఏండ్లతరబడి బందించి ఉంచుతున్నారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రశ్నించాల్సి న అవసరముందన్నారు. జైళ్ళలో మగ్గుతున్న రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అదే విధంగా ప్రపంచ పోలీసుగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన వెనిజుల అధ్యక్షుడు నీకోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోస్రా లను వెంటనే విడుదల చేయాలని, దేశ సర్వభౌమత్వాన్ని కాపాడాలని కోరారు.కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్య వేదిక కన్వీనర్ బీసం రామయ్య, భారత్ బచావో జిల్లా కన్వీనర్ ఉదయ, కిరణ్మయి, సామాజిక వేత్త డాక్టర్ జె.రాజు, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, విద్యా వంతుల ఐక్య వేదిక అధ్యక్షులు అంబటి నాగయ్య, ముస్లిం విద్యావంతుల ఐక్య వేదిక అధ్యక్షుడు మోజమ్ హుస్సేన్, జమైతే అవామ్ అధ్యక్షులు ఎం.ఎ. సమీఖాద్రి, తెలంగాణ హాఫిజ్, అమిర్ షరీఫ్, మహబూబ్అలీలు పాల్గొన్నారు.

## సర్వజ్ఞ ఫౌండేషన్ మెరిట్ స్కాలర్షిప్ అందజేత

నేరేడుచర్ల జనవరి 8 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలోని ఏవి ఆర్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అన్నపురెడ్డి సిద్ధార్థ స్థాపించిన సర్వజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్షిప్ లను సూర్యాపేట డిఎస్ పి పి ప్రసన్న కుమార్ అందజేశారు, ప్రథమ ర్యాంకు సాధించిన పి రేణుక, ద్వితీయ రాంక్ సాధించిన పి అక్షయ, ద్వితీయ రాంకు సాధించిన ఎం చందూలకు 20 వేల రూపాయల నగదును బహుమతులను అందజేశారు, ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి లక్ష్మారెడ్డి, కే దామోదర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం బాలు, ఉపాధ్యాయులు రేణుక, ఉమాపతి రెడ్డి, కృష్ణవేణి, గోవిందరాజు, స్రవంతి పద్మజలు పాల్గొన్నారు

## చింతలపాలెం మండలం తాసిల్దార్ గా ఎస్ సూరయ్య బాధ్యతలు స్వీకరణ

చింతలపాలెం (ప్రభాత వార్త) జనవరి 8:



చింతలపాలెం మండల తహసీల్దారుగా ఎస్. సూరయ్య (ఎఫ్ ఏ సి )గా గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. కోదాడ తాసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసిల్దారుగా పనిచేస్తున్న ఈయన చింతలపాలెం మండలా నికి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ టి. సురేందర్ రెడ్డి హుజూర్నగర్ ఆర్డిఓ ఆఫీస్ కు డీఏఓ గా బదిలీ అయ్యారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## గ్రామదేవతల ఆలయాలలో ప్రత్యేక పూజలు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 08



నార్కెట్ పల్లి గ్రామంలోని గ్రామదేవతల ఆలయాలు శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తులు కమిటీలుగా ఏర్పడి నార్కట్పల్లి గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుతూ దాతల సహకారంతో ఆయా ఆలయాలను పునర్నిర్మించి దేవత విగ్రహాలను పున ప్రతిష్టించి ప్రారంభించారు. కాగా ఇది జరిగి ఆరు నెలలు అయినప్పటికీ ఆయా ఆలయాలలో నిత్య ధూప దీప నైవేద్యాలు జరగకపోవడంతో గ్రామస్తులు పలు రకాల ఇబ్బందులు పడుతున్నారని భావించి అందరూ చల్లగా ఉండేలా దీవించాలని గ్రామదేవతలను కోరుతూ దాతల సహకారంతో అర్చకులను ఏర్పాటు చేసి నిత్య ధూప దీప నైవేద్య, పూజాధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దాతలు ధన రూపేనా, వస్తురూపేనా సహకరించడానికి ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయాల కమిటీ సభ్యులు, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య కోరారు. గురువారం గ్రామ దేవతల పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన దాతలు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి ఆలయాల పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగేందుకు సహకరించాలని కోరారు. అర్చకులకు జీతభత్యాలు ఇవ్వడానికి, పూజ వస్తువులకు దాతల సహకారం కోరారు. పూజా కార్యక్రమాలలో చెరువు చైర్మన్ మిరియాల రాములు, ఖమ్మం పాటి రాములు, మిరియాల యాదయ్య, దాసరి యాదయ్య, బండారు సత్యనారాయణ, గడ్డం సత్తయ్య, వీరన్న యువసేన అధ్యక్షులు మాదాసు నరసింహ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

హుజూర్ నగర్ రూరల్, జనవరి 8, ప్రభాతవార్త:



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు చేస్తా కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు అన్నారు. గురువారం బూరుగడ్డ మాచారం గ్రామంలోని జిల్లా , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ,పద్మ ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో అన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతను ఇస్తానని, పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నార్కట్‌పల్లి పట్టణ సుందరీకరణే ధ్యేయం

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 08** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నార్కెట్పల్లి పట్టణ సుందరి కరణే ధ్యేయంగా నకిరేకల్ నియోజక వర్గ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో నిరంతరం కృషి చేస్తానని నార్కెట్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ అన్నారు. నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో ..25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు ప్రజా నాయకులు, వేముల వీరేశం సర్పంచ్ తో కలిసి గురువారం ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ అభివృద్ధి పనులు పట్టణ రూపురేఖలను మార్చడమే కాకుండా, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులను కల్పించనున్నాయని అన్నారు. భరత్ మాట్లాడుతూ నార్కెట్పల్లిలో ప్రజలకు అన్ని మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏర్పడిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ సమూల అభివృద్ధికి కలిసి పనిచేయడానికి అందరూ సహకరించాలని కోరారు. నార్కట్ పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ నిరంతర కృషి, చొరవతో ఈ నిధులు మంజూరు కావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి ,పుల్లెంల అచ్చాలు, జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ రాములు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి వాలంటీర్ల ఎంపిక

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 08

ఎన్ ఎస్ ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి వాలంటీర్ల ఎంపిక గురువారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. భారత ప్రభుత్వ క్రీడలు, యువజనుల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలోని మార్యాన్ కళాశాల వేదికగా ఫిబ్రవరి 17 నుండి 23 వరకు మర్యాన్ కాలేజ్ కొట్టాయం, కేరళ రాష్ట్రం లో నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరం 2026కు ఉమ్మడి జిల్లా నుంచి అర్హులైన వాలంటీర్లను గురువారం ఎంపిక చేశారు. ప్రతిభ చూపిన వారికి భాషా పరిజ్ఞానం, కమ్యూనికేషన్స్ స్కిల్స్, సాంస్క ృతిక అంశాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి తెలిపారు. ఎంపికైన వాలంటీర్లు పురుషుల విభాగంలో రీ. తరుణ్ యూనివర్సిటీ సైన్స్ కళాశాల మహాత్మా గాంధీ యూనివర్సిటీ. మహిళా విభాగంలో వి. అహల్య టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ డి సి సూర్యాపేట. ఈ కార్యక్రమంలో డా. అనిత, శ్రీనివాస్ , డా. ఆనంద్ మేనేశ్వరి , సత్యవతి, ప్రియాంక, చైతన్య సుధా, పుష్పలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ పాల్గొన్నారు.

## యూరియ బుకింగ్ యాప్ పనితీరును పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ముఖ్య కార్యదర్శి కె.సురేంద్ర మోహన్

**నకిరేకల్, జనవరి 8, ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కె. సురేంద్ర మోహన్, నల్గొండ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నూతనముగా రైతులకు అందుబాటులోనికి తీసుకొని వచ్చిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ మరియు కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా నకిరేకల్ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణం దగ్గర పర్యవేక్షించినారు. ఈ సందర్భంగా రైతులతో



మాట్లాడి యాప్ యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ యూరియా యాప్ వల్ల రైతు సోదరులు తమ ఇంటి వద్ద నుండే ఎరువుల దుకాణంలో యూరియా లభ్యతను బట్టి, తాము పండించే పంటల ప్రకారం యూరియా బుక్ చేసుకొని, యూరియాను పొందవచ్చు అని చెప్పారు. యూరియా సరఫరాలో పార దర్శకత, సౌలభ్యం కల్పించటమే లక్ష్యంగా ఈ యాప్ పెట్టినట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా పట్టాదారు రైతులు, కౌలు రైతులు, భూమి ఉండి పట్టకాని రైతులు కూడా యూరియా పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తమ అనుభవాన్ని వ్యక్తపరుస్తూ యూరియా బుకింగ్ యాప్ వల్ల రైతులు యూరియ కోసం గంటల తరబడి ఎరువుల దుకాణం వద్ద నిలబడే బాధ లేకుండా వెంటనే యూరియా బుక్ చేసుకోని, యూరియా తీసుకోవచ్చుని, రైతులకు సమయం ఆదా అవుతుందనీ తెలిపారు. ఈ యూరియా బుకింగ్ యాప్ ఆప్ పనితీరు బాగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పంట కాలానికి అవసరమైన యూరియాను బుకింగ్ యాప్ ద్వారా రెండు దఫాలుగా ఇచ్చే విధంగా అమలు చేయాలని రైతులు కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రవణ్ కుమార్, జిల్లా సహకార అధికారి యం. పాత్యా నాయక్, నకిరేకల్ సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ జానిమియా, వ్యవసాయ విస్తరణ అధికారులు యస్. కె. హిదయతుల్లా, ఏ. లింగయ్య, రైతు సోదరులు పాల్గొన్నారు.

## పేదలకు దగ్గరగా లయన్స్ క్లబ్ సేవలు

శాలిగౌరారం జనవరి 8, ప్రభాతవార్త




ఉచిత కంటి వైద్య శిభిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మెన్ బుడిగె శ్రీనివాసులు కోరారు. గురువారం శాలిగౌరారం మండలం తక్కళ్లపహాడ్ గ్రామపంచాయితీ కార్యాలయం లో శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిభిరం ను నిర్వహించారు. 120 మంది కంటి వ్యాధిగ్రస్థులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. 25 మందికి కంటి అద్దాలను దాత రొండి శ్రీనివాస్ అందజేశారు. ఆపరేషన్ అవసరం ఉన్న 10 మందిని సూర్యాపేట కంటి ఆసుపత్రికి తీసుకవెళ్లారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలు వైద్యం కొరకు పట్టణాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో లయన్స్ క్లబ్ వారు దాతల సహకారం తో అన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిభిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం దాత, తక్కళ్లపహాడ్ గ్రామ సర్పంచ్ కట్టగూరి సురేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ భీమనపెల్లి చంద్రయ్య, క్లబ్ ప్రధాన కార్యదర్శి దామెర్ల శ్రీనివాస్, డీసి మెంబర్ డెంకల సత్యనారాయణ, క్లబ్ సభ్యులు రామడుగు వెంకట్రామ శర్మ, మురారిశెట్టి కరుణాకర్, లయన్స్ కంటి ఆసుపత్రి డాక్టర్ బంగారు స్వాతి, మాజీ సర్పంచ్ తీరుపారి మల్లయ్య, నాయకులు కట్టగూరి మహేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

